జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 290 విశాఖపట్నం మంగళవారం 06 జులై 2021 8 పేజీలు వెల : 5.00

# కేబినెట్ కసరత్తులు...!





## ఎవరి ప్రయత్నాల్లో వాళ్లు

విజయవాడ, జూలై 5, :ప్రస్తుతం కరోనా కష్టకాలంలో రాజకీయాల గురించి పెద్దగా మాట్లాడుకోవడానికేం లేదు. అయితే మరో మూడు, నాలుగు నెలల్లో ఏపీ కేబినెట్ ప్రక్షాళన ఉండడంతో కేబినెట్‌లో ఎవరు కొత్తగా వస్తారు ? ఎవరు ఉంటారు ? ఎవరు వెళతారు ? ఇవే కాస్త గరంగంగా వినిపిస్తున్నాయి. ఈ సారి ఏయే జిల్లాల నుంచి ఎవరు వెళతారు ? ఎవరు కొత్తగా కేబినెట్లోకి వస్తారన్నదే హాట్ టాపిక్. అయితే కీలకమైన కర్నూలు జిల్లాలో ఈ సారి ఈక్వేషన్లు సెట్ చేయడం జగన్‌కు కత్తిమీద సాములా మారిందన్నది నిజం. తొలి టర్మ్ కేబినెట్ లో జగన్ జిల్లాలో రెడ్డి సామాజిక వర్గంతో పాటు బీసీలకు చెరో పదవి ఇచ్చారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సీనియర్. ఆయన రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే ఈ వర్గంలోనే శిల్పా చక్రపాణి రెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి లాంటి సీనియర్లు ఉన్నా సబ్జెక్ట్ ఉండడంతో పాటు ఆర్థిక వ్యవహారాల్లో మంచి పట్టు ఉండడం.. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పీఏసీ చైర్మన్‌గా నాటి అధికార పార్టీ నేతలను ముప్పుతిప్పలు పెట్టడంతో జగన్ బుగ్గనకు కీలకమైన ఆర్థికశాఖ కట్టబెట్టారు. ఇక బీసీ కోటాలో ప్రజారాజ్యం పార్టీ నుంచి వైసీపీలోకి వచ్చి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యే అయిన గుమ్మనూరు జయరాంకు పదవి వచ్చింది. ఇప్పటి వరకు బాగానే ఉన్నా ప్రక్షాళనలో మాత్రం జగన్‌కు చాలా జిల్లాల్లో తలనొప్పులు ఉన్నట్టుగానే కర్నూలులోనూ తలనొప్పులు తప్పేలా లేవు. జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రుల్లో ఇద్దరిని కంటిన్యూ చేసే ఛాన్సులు అయితే లేవు. బుగ్గన కంటిన్యూ అవుతారనే ఎక్కువ మంది అంటున్నారు. బీసీ మంత్రిగా ఉన్న జయరాంను తప్పిస్తే మరో బీసీ ఎమ్మెల్యే లేరు. ఎస్సీ ఎమ్మెల్యేలు తొగురు ఆర్థర్, డాక్టర్ సుధాకర్ ఇద్దరూ తొలిసారి రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేలు అయ్యారు. పైగా వీరిద్దరు అంత దూకుడుగా కూడా ఉండరు. ఎస్సీ కోటాలో వీరికన్నా మిగిలిన జిల్లాల్లో చాలా మంది(మిగతా 2లో..)

## జల జగడంపై కేంద్ర మంత్రులకు జగన్ లేఖ



అమరావతి,జులై 05, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రి షెకావత్, పర్యావరణ మంత్రి జవదేకర్‌కు లేఖ రాశారు. ఈ లేఖలో తెలంగాణపై ఆయన కీలక వ్యాఖ్యలే చేశారు. తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలం, సాగర్, పులిచింతల జలాలను విద్యుదుత్పత్తికి వాడుకుంటోందని, కేఆర్ఎంబీ ఆదేశించినా వినకుండా జలాలను వినియోగించుకుం టోందని ఆ లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ తీసుకొచ్చిన 34 జీవో పునర్విభజన చట్టానికి వ్యతిరేకమన్నారు. రాయలసీమకు నీరందించేందుకు ఎత్తిపోతల పథకం నిర్మిస్తున్నామని, అదనపు ఆయకట్టు లేదని, కేటాయించిన నీటినే వాడుకుంటామన్నారు.తెలంగాణ అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోవాలని కేఆర్ఎంబీకి లేఖలు రాసినా పట్టించుకోలేదని సీఎం జగన్ పేర్కొన్నారు. పాలమూరు – రంగారెడ్డి, డిండి, కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ పథకాలు నిబంధనలకు విరుద్ధమన్నారు. అక్రమ ప్రాజెక్ట్‌ల నిర్మాణాన్ని తెలంగాణ ప్రభుత్వం వేగవంతం చేసిందన్నారు. అక్రమ ప్రాజెక్టులను సందర్శించి నిలిపివేయాలని కోరినా కేఆర్ఎంబీ వెళ్లలేదని పేర్కొన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పనుల వద్దకు వస్తామని లేఖలు రాస్తున్నారని, తమ వద్దకు వచ్చే ముందు తెలంగాణ ప్రాజెక్టులను సందర్శించాల్సిందేనని సీఎం జగన్ అన్నారు.అక్కడ ప్రాజెక్టులను సందర్శించకుండా ఇక్కడకు రావాల్సిన అవసరం లేదని సీఎం జగన్ స్పష్టం చేశారు. కేఆర్ఎంబీ పరిధిని నోటిఫై చేయాలన్నారు. ఇరు రాష్ట్రాల ప్రాజెక్టులు, రిజర్వాయర్లను కేఆర్ఎంబీ పరిధిలోకి తీసుకెళ్లాలని, రిజర్వాయర్లకు కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలని కోరారు. తటస్థంగా ఉండాల్సిన కేఆర్ఎంబీ అధికారులు తెలంగాణకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ అంశంపై కేఆర్ఎంబీ అధికారులకు తగిన సూచనలు చేయాలని కోరారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలని సీఎం జగన్ ఆ లేఖలో కోరారు.

## కర్ఫ్యూ సడలింపుల్లో మార్పులు



అమరావతి,జులై 05, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కర్ఫ్యూ సడలింపుల్లో పలు మార్పులు ప్రకటించింది. తాజా నిబంధనల ప్రకారం.. ఉభయ గోదావరి జిల్లాల్లో ఉదయం 6 నుంచి రాత్రి 7 వరకు సడలింపు ఉంటుంది. సాయంత్రం 6 గంటలకే దుకాణాలు మూసివేయాల్సి ఉంటుంది. ఇక మిగిలిన 11 జిల్లాల్లో ఉదయం 6 నుంచి రాత్రి 10 వరకు సడలింపునిచ్చిన ప్రభుత్వం.. ఆయాచోట్ల రాత్రి 9 గంటలకే దుకాణాలు మూసివేయాలని స్పష్టం చేసింది.అదే విధంగా.. రాష్ట్రంలో సినిమా థియేటర్లు తెరిచేందుకు అనుమతినిచ్చింది. అయితే, సీటుకు సీటుకు మధ్య గ్యాప్ ఉండాలని ఆంక్షలు విధించింది. ఇక కోవిడ్ ప్రొటోకాల్స్‌తో రెస్టారెంట్లు, జిమ్స్, కల్యాణ మండపాలకు అనుమతినిచ్చిన ప్రభుత్వం... శానిటైజర్, మాస్క్ ధరించడం, భౌతికదూరం పాటించడం తప్పని సరి అని పునరుద్ఘాటించింది.

## అతిపెద్ద వ్యాక్సినేషన్ డ్రైవ్:మోడీ



న్యూఢిల్లీ,జులై 05, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా నుంచి బయటపడడానికి 'వ్యాక్సినేషన్' ఏకైక మార్గమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వ్యాక్సినేషన్ మొదటి నుంచి తాము దేశంలో డిజిటల్ వ్యూహాన్ని అనుసరించాలనే తాము వ్యూహం పన్నామని అన్నారు. సోమవారం 'కొవిన్ అంతర్జాతీయ సదస్సు' జరిగింది. దీనిలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను చేపట్టేందుకు భారత్ వినియోగిస్తున్న డిజిటల్ వేదికే కొవిన్. కరోనాపై పోరులో భాగంగా ఈ ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌ను దాదాపు 50 దేశాలకు ఉచితంగా అందించేందుకు భారత్ సిద్ధమైంది. దేశ విదేశాలకు చెందిన ఆరోగ్య రంగ నిపుణులు ఈ సదస్సులో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... ప్రపంచమంతా ఒకే కుటుంబం అన్న విధానాన్ని (మిగతా 2లో..)

## 15వేల కోట్ల కుంభకోణంపై సీబీఐ విచారణ కోరాలి:చంద్రబాబు



అమరావతి,జులై 05, ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణా జల వివాదంపై వెంటనే సీఎం అఖిలపక్షాన్ని ప్రధాని, జలశక్తి మంత్రి వద్దకు తీసుకెళ్లాలని మాజీ సీఎం చంద్రబాబు అన్నారు. తూర్పుగోదావరి– విశాఖ సరిహద్దులో లాటరైట్, బాక్సైట్ మాఫియా కోసం ఫారెస్టు చట్టాల్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రూ.15 వేల కోట్ల కుంభకోణంపై సీబీఐ విచారణ కోరాలని సూచించారు. తాడేపల్లి గ్యాంగ్‌రేప్ నిందితులు ఆళ్ల అనుచరులు కాబట్టే అరెస్ట్ చేయలేదనే అనుమానాలు ఉన్నాయన్నారు.

## వచ్చే నెలలో భారత్‌ను తాకనున్న థర్డ్‌వేవ్



న్యూఢిల్లీ, జులై 05, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా సెకండ్ వేవ్ నుంచి యావత్ భారతదేశం ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న వేళ థర్డ్ వేవ్‌పై ఊహాగానాలు మొదలయ్యాయి. సెకండ్ వేవ్ కంటే థర్డ్ వేవ్ భయంకరంగా ఉంటుందని కొందరంటే, దాని ప్రభావం అంతంత మాత్రమేనని మరికొందరు అంటున్నారు. ఈ విషయంలో నిపుణుల్లోనూ భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే నెలలోనే థర్డ్ వేవ్ భారత్‌ను తాకుతుందంటూ భారతీయ స్టేట్ బ్యాంక్ పరిశోధన నివేదిక పేర్కొనడం ఆందోళన రేకెత్తిస్తోంది. 'కొవిడ్–19: ది రేస్ టు ఫినిషింగ్ లైన్' పేరుతో పబ్లిష్ అయిన ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక.. ఆగస్టులో థర్డ్ వేవ్ తాకుతుందని, సెప్టెంబరులో తీవ్రస్థాయికి చేరుతుందని పేర్కొంది. కరోనా సెకండ్ వేవ్ మే 7న పతాకస్థాయికి చేరిందని గుర్తుచేసింది. ఏప్రిల్‌లో దేశాన్ని తాకిన సెకండ్ వేవ్ మేలో గరిష్టానికి చేరుకుందని తెలిపింది. ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళతోపాటు ఇతర రాష్ట్రాల్లో వేలాది కుటుంబాలపై ప్రభావం చూపిందని వివరించింది. ప్రస్తుత గణాంకాల ప్రకారం చూస్తే జులై రెండోవారం నాటికి దేశంలో కరోనా రోజువారీ కేసుల సంఖ్య 10 వేలకు పడిపోతుందని, అయితే ఆగస్టు రెండో వారం నుంచి కేసుల సంఖ్య మళ్లీ పెరిగే అవకాశం ఉందని తెలిపింది. దేశంలో నేడు 39,796 కరోనా కేసులు నమోదయ్యాయి. 42,352 మంది కోలుకోగా 723 మంది చనిపోయారు. తాజా కేసులతో కలుపుకుని దేశంలో ఇప్పటి వరకు నమోదైన కరోనా కేసుల మొత్తం సంఖ్య 3,05,85,229కు చేరుకుంది. 4 లక్షల మందికిపైగా మరణించారు. దేశంలో ఇంకా 4.82 లక్షల కేసులు క్రియాశీలంగా ఉన్నాయి. అలాగే, ఇప్పటి వరకు 35 కోట్ల మందికి టీకాలు వేశారు. దేశంలో కరోనా వైరస్ ఉద్ధృతి, బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థలపై దాని ప్రభావం వంటి అంశాలపై ఎస్‌బీఐ నిపుణుల బృందం ఎప్పటికప్పుడు అంచనా వేసి నివేదికలు రూపొందిస్తుంటూ ఉంటుంది.

## రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు



విశాఖపట్నం,జులై 05, ప్రజాపాలన ప్రతినిధి: ఉత్తర భారతదేశంలో హిమాలయ ప్రాంతాన్ని ఆనుకొని ఏర్పడిన రుతుపవన ద్రోణి స్థిరంగా కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఆదివారం ఉదయం కోస్తాంధ్ర మీదుగా ఉపరితల ద్రోణి ఏర్పడింది. ఈ కారణంగా రానున్న రెండు రోజుల పాటు దక్షిణ కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలాగే పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు (మిగతా 3లో..)

### మాన్సాస్ ట్రస్ట్ కార్యకలాపాలపై
## ఆడిట్‌కు రంగం సిద్ధం

**పూర్తిస్థాయి రికార్డులు ఇస్తేగానీ ఆడిట్ చేయలేం**
**జిల్లా ఆడిట్ అధికారి హిమబిందు**



విజయనగరం,జులై 05, ప్రజాపాలన ప్రతినిధి: మాన్సాస్ ట్రస్ట్ కార్యకలాపాలపై జిల్లా ఆడిట్ అధికారి ఆధ్వర్యంలో ఆడిటింగ్ చేసేందుకు సిద్ధమయ్యారు. మాన్సాస్ కార్యాలయానికి అధికారులు సోమవారం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆడిట్ అధికారి హిమబిందు మీడియాతో మాట్లాడుతూ, మాన్సాస్ ఆడిట్ 2004–05 నుంచి జరగాల్సి ఉందని పేర్కొన్నారు.ఆడిట్‌కి సంబంధించిన మొత్తం రికార్డులు అడిగామని.. ప్రస్తుతానికి కొన్ని హార్డ్‌కాపీలు మాత్రమే అందజేశారని తెలిపారు. పూర్తిస్థాయి రికార్డులు ఇస్తేగానీ ఆడిట్ చేయలేమని ఆమె తెలిపారు. మిగిలిన రికార్డ్స్ కోసం అధికారులతో సంప్రదింపులు చేస్తున్నామన్నారు.

PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# డివిజన్లో 1.95 లక్షల డోస్‌ల వ్యాక్సినేషన్

- 71 వేల 840 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూలై 5: గుడివాడ డివిజన్ లో వ్యాక్సినేషన్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతోందని, ఇప్పటి వరకు ఒక లక్షా 95 వేల 829 డోసుల వ్యాక్సినేషన్ చేశామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. సోమవారం వ్యాక్సినేషన్ ప్రక్రియ, కరోనా నిర్ధారణ పరీక్షలు, గుడివాడ ఏరియా ప్రభుత్వాసుపత్రిలో పిడియాట్రిక్ వార్డు ఏర్పాటు తదితరాలపై మంత్రి కొడాలి నాని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ డివిజన్లో కొవిషీల్డ్ మొదటి డోసును ఒక లక్షా 01 వేల 953 మందికి, 2 వ డోసును 43 వేల 279 మందికి, ఐదేళ్ళ లోపు పిల్లలున్న తల్లులు 16 వేల 545 మందికి వ్యాక్సిన్ ఇచ్చామని తెలిపారు. అలాగే కొవార్టిన్ మొదటి డోసును 20 వేల 065 మందికి, రెండవ డోసును 14 వేల 987 మందికి ఇచ్చామన్నారు. డివిజన్లో గత ఏప్రిల్ 1 వ తేదీ నుండి 71 వేల 840 మందికి కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షలను నిర్వహించినట్టు తెలిపారు. ఈ నెల 4 వ తేదీన గుడివాడ పట్టణంలో 96 మందికి, గుడివాడ రూరల్ మండలంలో 19 మందికి, గుడ్లవల్లేరు మండలంలో 54 మందికి, కైకలూరు మండలంలో 143 మందికి, కలిదిండి మండలంలో 138 మందికి, మండవల్లి మండలంలో 13 మందికి, ముదినేపల్లి మండలంలో 110 మందికి, నందివాడ మండలంలో 10 మందికి, పామర్రు మండలంలో 287 మందికి, పెదపారుపూడి మండలంలో 167 మందికి కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షలు జరిగాయన్నారు. డివిజన్లో పాజిటివిటీ 1.15 శాతానికి తగ్గిందని చెప్పారు. కరోనా థర్డ్ వేవ్ ను దృష్టిలో పెట్టుకుని గుడివాడ ఏరియా ప్రభుత్వాసుపత్రిలో పిడియాట్రిక్ వార్డును ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఆక్సిజన్ కంట్రోల్ లైన్స్, ఐసీయూ ఏర్పాటు పనులను ఏపీఎస్ఎంఐడీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని చెప్పారు. ఐసీయూలో 10 బెడ్ లతో పాటు మరో 10 ఆక్సిజన్ బెడ్లను పిడియాట్రిక్ వార్డులో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వ్యాక్సినేషన్ ప్రక్రియను నిర్వహించామని గుర్తుచేశారు. గత నెల 20 వ తేదీన నిర్వహించిన మెగా డ్రైవ్ లో 13 లక్షల 72 వేల 481 మందికి వ్యాక్సినేషన్ చేశామని తెలిపారు. అధిక సంఖ్యలో వ్యాక్సిన్లు అందుబాటులో ఉంటే అంతే స్థాయిలో వ్యాక్సినేషన్ చేసే సామర్థ్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని చెప్పారు. వ్యాక్సిన్లు అందుబాటులోకి రాగానే మరో మెగా డ్రైవ్ నిర్వహించాలన్న ఆలోచనలో సీఎం జగన్మోహనరెడ్డి ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో కరోనా యాక్టివ్ కేసులు తగ్గుముఖం పట్టాయని మంత్రి కొడాలి నాని తెలిపారు.

## వెంకటేశ్వర స్వామికి జ్యేష్ట అభిషేకములు నిర్వహణ



జగ్గయ్యపేట5జులై(ప్రజాపాలన)జగ్గయ్యపేట మండ లం తిరుమలగిరి గ్రామములో వేంచేసియున్న శ్రీ వెం కటేశ్వర స్వామి వారి దేవస్తానము నందుసోమవారం లోకకళ్యాణార్థం శ్రీ స్వామి వారికి జ్యేష్ట అభిషేకము లు నిర్వహించుట జరిగినది. ఈ కార్యక్రమము ఆల య అర్చకులు శ్రీ తిరునగరి రామకృష్ణమాచార్యులు వారి పర్యవేక్షణలో నిర్వహించుట జరిగినదని ఆల య సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణా ధి కారి ఎన్ ఎస్ చక్రధరరావు తెలిపియున్నారు.

## అంత్యక్రియలకు 50000 రూపాయలు సహాయం



జగ్గయ్యపేట5జులై(ప్రజాపాలన)చిల్లకల్లు పోలీస్ స్టేష న్ లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న హెచ్ 984 బొబ్బిలి.ప్రసాదరావు సోమవారం అనారోగ్య కా రణం గా చికిత్స పొందుతూ విజయవాడ ప్రైవేట్ హా స్పిట ల్ నందు చనిపోవటం జరిగింది, సదరు విష యం తె లుసుకున్న కృష్ణాజిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు వెం టనే స్పందించి , మరణానికి గల కారణా లు తెలుసు కొని నందిగామ డీ.ఎస్.పి నాగేశ్వరరెడ్డి, జగ్గయ్యపే ట సీఐ చంద్రశేఖర్, చిల్లకల్లు ఎస్ఐ దుర్గా ప్రసాద్ ను పంపించటం జరిగింది,అనంతరం ఎస్పీ రవీంద్రనాథ్ బాబు ఆదేశాల మేరకు డి.ఎస్.పి నాగే శ్వరరెడ్డి, సిఐ చంద్రశేఖర్, మరియు స్థానిక ఎస్సై దు ర్గా ప్రసాద్ మ రియు సిబ్బంది సహాయంతో అంత్య క్రియలకు 500 00 రూపాయలు ఇవ్వటం జరిగింది, కృష్ణా జిల్లా పో లీస్ తమ వెంట ఉంటుందని, ఏ అ వ సరం వచ్చిన కు టుంబ పెద్దగా బాధ్యత తీసుకొని అండగా నిలుస్తామని , చనిపోయిన బొబ్బిలి ప్రసాద్ కుటుంబానికి తె లియజేశారు.

## సినీనటుడు చరణ్ సమక్షంలో ఇంతియాజ్ హుస్సేన్ జయంతి




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: సయ్యద్ ఇంతియాజ్ హుస్సేన్ భౌతికంగా దూరమయినా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని సినీనటుడు చరణ్ కొనియాడారు.ఆదివారం పెజ్జోని పేట, మజీదు సెంటర్ లో సయ్యద్ ఇంతియాజ్ హుస్సేన్ 35వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సినీనటుడు చరణ్ విచ్చేసి అభిమానుల మధ్య కేకును కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఆదుకునే ఇంతియాజ్ హుస్సేన్ మనమధ్య లేకపోవడం బాధాకారమని ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఇంతియాజ్ హుస్సేన్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సయ్యద్ ఫయాజ్ హుస్సేన్, సయ్యద్ జాకీర్ హుస్సేన్, యూనుస్, షేక్ సలీం, శేఖర్, చంటి, ఖాన్, నయీమ్,తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఛాన్సలర్ నే ప్రిన్సిపాల్ గా నియమించిన సెయింట్ ఆన్స్



వేటపాలెం, జూలై 5(ప్రజాపాలన): మోడి యూనివర్సిటీ జైపూర్ నందు వైస్ ఛాన్సలర్ గా విధులను నిర్వర్తించిన డాక్టర్ యమ్. వేణుగోపాలరావును నూతన ప్రిన్సిపాల్ గా నియమించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు అన్నారు. సోమవారం సెయింట్ ఆన్స కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విశేష అనుభవముతో, ఇండో జర్మన్ ఇన్స్టిట్యూట్ ఆడ్వాన్స్ టెక్నాలజీ వంటి అంతర్జాతీయ సంస్థలతో అనుబంధము కలిగి, 28 సంవత్సరాల అపార అనుభవముతో, ఆంధ్రా యూనివర్సిటి నుంచి పి.హెచ్.డి పొందిన డాక్టర్ యమ్. వేణుగోపాలరావును నియమించినట్లు తెలిపారు. గతంలో రిట్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్స్, రాయపూర్, గీతాంజలి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ స్టడీస్, ఉదయపూర్ నందు ప్రిన్సిపాల్, డైరక్టర్ హెూదాలలో వేణు గోపాల్ విధులను నిర్వహించారన్నారు. జాతీయ , అంతర్జాతీయ జర్నల్స్ నందు వివిధ పరిశోధనా పత్రాలను ప్రచురించారు. అకడమిక్, రీసెర్చ్ ఎడ్యుకేషన్ రంగాలలో పలు అవార్డులను కైవసము చేసుకొని 3వ ఎసియా ఫసిఫిక్ ఎడ్యుకేషన్ టీచింగ్ ఎవార్డ్స్ 2020లో బెస్ట్ ఎకడమిక్ లీడర్ అవార్డును పొందారన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు, డైరెక్టర్ సి సుబ్బారావు, మేనేజర్ ఆర్ వి రమణమూర్తి, ఆయా శాఖల విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, ప్రముఖ రచయిత డాక్టర్ రావూరి.భరద్వాజ సాహిత్యం అజరామరం




చీరాల(ఒంగోలు),జులై 05, ప్రజాపాలన ప్రతినిధి: భారతీయ జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, ప్రముఖ రచయిత డాక్టర్ రావూరి భరద్వాజ సాహిత్యం, అజరామరమైనదని విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.నాగ వీరభద్రా చారి అన్నారు.చీరాలలోని రావూరి భరద్వాజ సాహితీ సమితి ఆధ్వర్యంలో, రావూరి భరద్వాజ 94 వ జయంతి వేడుకలను ఘనంగా



నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ, డాక్టర్ రావూరి భరద్వాజ తన స్వీయానుభవాలను మేళవించి, సజీవమైన రచనలు చేశారని, భరద్వాజ్ జీవితమే ఒక మహా గ్రంథమని వారు పేర్కొన్నారు.సేవారత్న కాకరపర్తి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, డాక్టర్ రావూరి భరద్వాజకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భరద్వాజ రచనలు, వ్యక్తిత్వం గురించి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ బత్తుల బ్రహ్మారెడ్డి, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు హరిహరరావు, చీరాల హేతువాదసంఘం అధ్యక్షులు యలమందా రెడ్డి , విశ్రాంత ఇంజనీర్ అనంతు రామచంద్రమూర్తి, రిటైర్డ్ ఎస్సీ కృష్ణమూర్తి, డాక్టర్.బీరం.సుందర రావు,తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ జీవితంలో ఎంతో సంతృప్తి కల్గించే మరపురాని మధుర జ్ఞాపకం

**- వైయస్సార్ కాంగ్రెసు పార్టీ యువనాయకులు కరణం వెంకటేష్ బాబు**



చీరాల(ఒంగోలు) : దేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగని విధంగా 'నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు' పథకం కింద అర్హులైన పేద, మధ్య తరగతి ప్రజలకుఇంటి స్థల పట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన సంబరాలు, తన రాజకీయ జీవితంలో ఎంతో సంతృప్తి కల్గించే మరపురాని మధుర జ్ఞాపకం అని, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ యువనాయకులు కరణం వెంకటేష్ బాబు అన్నారు. చీరాల రామకృష్ణాపురం క్యాంపు కార్యాలయంలో, చీరాల పట్టణ నివాసస్థలాలకు సంబంధించిన, 171 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం, కరణం వెంకటేష్ బాబు చేతుల మీదుగా జరిగింది.ఈ కార్యక్రమంలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కౌన్సిలర్ మించాల సాంబశివరావు, కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, గొట్టిపాటి ఎబినేజర్, దాసరి శారద, గోలి స్వాతి, చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు ప్రభాకర్ లు, మున్సిపల్ డీఈ,వన్ టౌన్ సీఐ.రాజమోహన్, నాయకులు దివి జయరామ్,కౌన్సిలర్ల మరియు అధికారులు హాజరయ్యారు.

## అతిపెద్ద వ్యాక్సినేషన్ డ్రైవ్:మోడీ

(మొదటి పేజీ తరువాయి)

భారతీయులు గట్టిగా విశ్వసిస్తారని, మహమ్మారి తర్వాత చాలా మంది విదేశీయులు కూడా ప్రస్తుతం ఈ సూత్రాన్ని బలంగా విశ్వసిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అందుకే కొవిన్ టెక్నాలజీని విశ్వవ్యాపితం చేయడానికి ఓపెన్ సోర్స్‌గా ఉంచినట్లు మోదీ తెలిపారు. కోవిడ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో సాంకేతికత అంతర్గతంగా చాలా పాత్ర పోషించిందని, టెక్నాలజీలోని వనరులను వాడుకోవడానికి ఓ పరిమితి అంటూ లేదని, ఈ అంశం బాగా కలిసొచ్చిందని అన్నారు. అందుకే కోవిడ్ ట్రేసింగ్, ట్రాకింగ్ యాప్‌ను ఓపెన్ సోర్స్ చేసేశామని మోదీ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కరోనా కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలుపుతున్నట్లు మోదీ ప్రకటించారు. వందేళ్లలో ఇంత పెద్ద మహమ్మారి ఏదీ లేదని, కరోనాకు దేశ, విదేశం అన్న తేడా లేదని మోదీ పేర్కొన్నారు.

## కేబినెట్ కసరత్తులు...!

(మొదటి పేజీ తరువాయి)

సీనియర్లు ఉన్నారు. జయరాంను తప్పించి రెండో బెర్త్ ఇస్తే మళ్లీ రెడ్డి నేతకే ఇవ్వాల్సి ఉంది.మంత్రాలయంలో సీనియర్ నేత బాల నాగిరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి బలమైన లాబీయింగ్ స్టార్ట్ చేసేశారు. ఈ ముగ్గురు నేతలు కూడా సీనియర్లే కావడంతో ఎవరికి వారే తమకే పదవి ఇవ్వాలంటున్నారు. సాయి ప్రసాద్ రెడ్డి, రెండు సార్లు, బాల నాగిరెడ్డి మూడు సార్లు ఎమ్మెల్యేలు. వీరిద్దరు సోదరులే కావడంతో అండర్ స్టాండింగ్‌తో ముందుకు సాగుతున్నారట. ఇక నంద్యాల ఉప ఎన్నిక టైంలో పార్టీలో చేరిన శిల్పా చక్రపాణి రెడ్డి తన ఎమ్మెల్సీ పదవిని కూడా వదులుకున్నారు. ఇప్పుడు ఆయన కూడా తనకు జగన్ నాడే మంత్రి పదవి ఇస్తానని హామీ చెప్పేసుకుంటున్నారు. మైనార్టీ కోటాలో అంజాద్ బాషాను తప్పిస్తే తనకే పదవి వస్తుందని కర్నూలు సిటీ ఎమ్మెల్యే మహ్మద్ హఫీజ్ ఖాన్ ప్రచారం చేసుకుంటున్నారు. జయరాంను తప్పిస్తే రెండో ఛాన్స్ కూడా జగన్ రెడ్లకే ఇస్తారా ? లేదా ఊహించని విధంగా మైనార్టీలకు ఇస్తారా ? అన్నది చూడాలి.

## చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆక్సిజన్ గ్యాస్ సిలిండర్ అందజేత



కారంపూడి,జులై 05, ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్ లో నివసిస్తున్న అంగడి వెంకట రమణ అనే మహిళ గత కొద్ది రోజులుగా కరోనాతో అల్లాడిపోతున్న తరుణంలో తనకు ఆక్సిజన్ అవసరమై కారంపూడి చిరంజీవి ఫ్యాన్స్ ను కోరగా చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఆక్సిజన్ వారి ఇంటి వద్ద ఆక్సిజన్ సిలిండర్ అమర్చారు రోగి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ మరియు జనసైనికులు మాకు ఎంతో సహాయ పడ్డారు అని వారన్నారు ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత మండల అధ్యక్షుడు ఎస్ ఎం కె నాయుడు బద్రి జనసైనికులు పాల్గొన్నారు.

## గత పాలకుల నిర్లక్ష్యంతో శిధిలావస్థకు చేరిన ప్రభుత్వపాఠశాలలు ప్రభుత్వవిప్ సామినేనిఉదయభాను



పెనుగంచిప్రోలుజులై5ప్రజాపాలన:గతపాలకులనిర్లక్ష్యం కారణంగా దశాబ్దాలుగా శిథిలావస్థకు ప్రభుత్వ పా ఠ శాలలు చేరుకున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గ య్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభా ను తె లియజేశారు. సోమవారం పెనుగంచిప్రోలు మండలం లోని ముండ్లపాడు గ్రామంలోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ పాదయా త్రలో ప్రత్య క్షంగా చూసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు అధికారంలోకి రాగానే 'మన బడి నాడు%--%నేడు' కార్యక్రమానికి శ్రీకారం చేపట్టారని తెలి పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అ త్యంత ప్రాధాన్యతతో శ్రీకారం చుట్టిన 'మనబడి నా డు%--%నేడు కార్యక్రమంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభు త్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. నాణ్యతలో ఎక్కడా రాజీ లేకుం డా పది రకాల సౌకర్యాలను కల్పించాలని నిర్ణయం తీసుకున్నారని, తొలిదశలో 15,715 స్కూళ్లలో అభి వృద్ధి పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. రెం డో దశలో 12,240 స్కూళ్లలో అభివృద్ధి పనులు చేప ట్టేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, ముండ్లపాడు ప్రభుత్వ పాఠశాల పూర్తిగా శిథిలావస్థ కు చేరుకుందని అన్నారు. నాడు - నేడు కార్యక్రమం లో భాగంగా రెండవ దశలో పాఠశాల అభివృద్ధి పను లను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసు కో వాలని ఉన్నతాధికారులను ఆదేశించారు

# రాష్ట్రవ్యాప్తంగా రంగా విగ్రహాల ఏర్పాటు, రంగా కున్న ప్రజాదరణకు నిదర్శనం - కాపునాడు ప్రకాశం జిల్లా కన్వీనర్ ఆమంచి స్వాములు

– వంగవీటి మోహన రంగా ఆశయసాధనకు కృషి చేస్తా

– అత్యంత ఘనంగా రంగా విగ్రహావిష్కరణ,జయంతి వేడుకలు





ఒంగోలు,జులై 05, ప్రజాపాలన ప్రతినిధి: కాపు ఉద్యమాల స్ఫూర్తి ప్రధాత, కాపుల ఆరాధ్య నేత, ముఖ్యమంత్రి ప్రధానమంత్రి కాకపోయినా, రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో చోట్ల రంగా విగ్రహాలను ఏర్పాటు, స్వర్గీయ వంగవీటి మోహన రంగా కున్న ప్రజాదరణకు నిదర్శనమని, రంగా ఆశయాల సాధనకు కృషి చేస్తామని ప్రకాశం జిల్లా కాపునాడు కన్వీనర్, కాపు ఉద్యమనేత, ఆమంచి.శ్రీనివాసరావు(స్వాములు) అన్నారు.ఒంగోలు వాసేపల్లిపాడు గ్రామంలో, కాపుయూత్ ఫోర్స్ఆధ్వర్యంలో జరిగిన వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ, జయంతి వేడుకలకు, ఆమంచి.శ్రీనివాసరావు(స్వాములు), అతని కుమారుడు,యువ నాయకులు ఆమంచి రాజేంద్ర,మంచాల సాయి సుధాకర్ నాయుడు,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.విగ్రహావిష్కరణ అనంతరం జరిగిన సభలో, వంగవీటి మోహనరంగా జీవిత చరిత్రకు,సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించారు.కాపుల అభ్యున్నతికి వారి సంక్షేమానికి కృషిచేస్తామని, ఈ సందర్భంగా కాపు సంఘునాయకులతో ప్రమాణం చేయించారు.తొలుత ప్రకాశం జిల్లా కాపునాడు కన్వీనర్ ఆమంచి స్వాములు, అతని కుమారుడు ఆమంచి రాజేంద్రకు, గ్రామ పెద్దలు,(మరియు) కాపునాయకులు, రంగా అభిమానులు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు.






## వేటపాలెంలో చోరీ బంగారం నగదు అపహరణ

వేటపాలెం, జూలై 5(ప్రజాపాలన): వేటపాలెంలోని జాగాబత్తినవారి వీధిలో సోమవారం తెల్లవారు జామున చోరీ జరిగింది. 10 సవర్ల బంగారం ,రూ 50 వేలు నగదు చోరీ జరిగినట్లు దొగుపర్తి ఇందిరాదేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎస్ఐ కె కమలాకర్ నాయకత్వంలో క్లూస్ టీంతో దర్యాప్తు చేపట్టారు. పోలీసుల కధనం ప్రకారం దొగుపర్తి ఇందిరాదేవి 2 రోజులుగా ఇంట్లో లేకపోవడంతో దొంగలు చోరికి పాల్పడినట్లు తెలుస్తుందన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్లో, కృష్ణపట్నం ఆనందయ్య మందు పంపిణీ

– యడంచినరోశయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో,ఆనందయ్య మందు ఉచితంగా పంపిణీ





చీరాల(ఒంగోలు) : యడం.చినరోశయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సేవాగుణంలో తండ్రిని మించిన తనయునిలా యడం.బాలాజీ, చీరాల నియోజకవర్గ ప్రజలకు ఆనందయ్య మందు, అందుబాటులోకి తీసుకురావటం ప్రశంసనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు.యడం చిన రోశయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో, చీరాల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ యడం బాలాజీ సౌజన్యంతో, స్థానిక మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్లోని వ్యాపారులకు, గుమస్తాలకు, ఆనందయ్య కరోనా నివారణ మందు పంపిణి చేయడం జరిగింది. చీరాలలో ప్రజలందరికి అందజేయడమే లక్ష్యంగా, కృష్ణపట్నం ఆనందయ్య మందు పంపిణీ చేస్తున్నామని, ఫౌండేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు.స్వర్గీయ యడం.చినరోశయ్య సేవాతత్పరత, చీరాల నియోజకవర్గంలోని ప్రజలందరికీ తెలుసని, తండ్రి బాటలో నడుస్తూ, తండ్రి జ్ఞాపకార్థం యడంచినరోశయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కరోనామహమ్మారి నివారణకై, చీరాల ప్రజలకు ఆనందయ్య మందును, ఉచితంగా పంపిణీ చేయడం నిజంగా ప్రశంసనీయమని, బాలాజీ సేవలను, పలువురు అభినందించారు.ఆక్సిజన్ కొరతతో ఇబ్బంది పడుతున్న వారికి చేయవద్దని అందించేందుకు, ఆక్సిజన్ కాన్సెంట్రేటర్స్ సైతం అందించేందుకు, ఫౌండేషన్ వారు ముందుకు రావడం ప్రశంసనీయమన్నారు.దశలవారీగా నియోజకవర్గ ప్రజలందరికీ ఈ మందు ను పంపిణీ చేస్తామని వారు ఈ సందర్భంగా చెప్పారు. అలాగే కరోనాబాధితుల అవసరార్థం, ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను కూడా సిద్ధంగా ఉంచామని వివరించారు.ఈ కార్యక్రమంలో గుర్రం అనిల్ , శ్రీరాం రాఘవయ్య, కుర్మాల హనుమంతరావు , చిన్ని లీలధర్, మంచికంటి వెంకటేశ్వరరావు, శ్రీరాం వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

పడే అవకాశాలున్నాయని వెల్లడించారు.ఇదిలా ఉండగా.. ఈ నెల రెండు లేదా మూడో వారంలో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే సూచనలున్నాయనీ, ఈ అల్పపీడనం ఏర్పడితే రాష్ట్రంలో వర్షాలు ఊపందుకోనున్నాయని వాతావరణ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిశాయి. పలుచోట్ల గంటకు 45 నుంచి 50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచాయి. వేపాడలో 9.3 సెం.మీ. వర్షపాతం నమోదుకాగా, ఆనందపురంలో 8.8, కె.కోటపాడులో 7.2, సంతబొమ్మాళిలో 7.1, యర్రగొండపాలెంలో 6.3, మందసలో 5.9, అనంతగిరిలో 5.9, విశాఖపట్నంలో 5.8, ఎస్.కోటలో 5.7, కోయిలకుంట్లలో 5.2, డెంకాడ, సోంపేటలలో 5, కొరిశపాడులో 4.8, రామభద్రాపురం, మార్కాపురంలలో 4.7, నిడదవోలులో 4.6, గుండ్లకుంటలో 4.5 సెం.మీల వర్షపాతం నమోదైంది.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు





ఒంగోలు జూలై 5 (ప్రజా పాలన అన్న) భారతీయ జనతాపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఈనెల 23వ తేదీ వర్ధంతి నుండి ఆరు తేదీ జయంతి వరకు రాష్ట్ర వ్యాప్తంగా కూడా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో చేపట్టడం జరిగింది. దీనిని పురస్కరించుకొని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం పెద్ద ఎత్తున బూత్ స్థాయి వరకు మొక్కలు నాటే ఈ కార్యక్రమం లో ఒంగోలు లో సమ్మర్ స్టోరేజ్ పక్కన ఉన్నటువంటి మినీ ఫంక్షన్ హాల్ పరిసర ప్రాంతం లో మొక్కలు నాటి ఆ మహానుభావుడికి ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది. కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి కృష్ణారెడ్డి, ఒంగోలు ఎర్రగొండపాలెం భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు బొద్దులూరి ఆంజనేయులు, అంగళకుర్తి చెన్నయ్య, యువ మోర్చా నాయకులు ధనేకుల శివాజీ, పెండ్యాల శ్రీనివాస్, బస్సునుపల్లి రాజశేఖర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్, నంబూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఖరీఫ్ సీజన్ కు వరి చిరుదాన్యాల పంపిణి



వేటపాలెం, జూలై 5(ప్రజాపాలన): మండలంలోని పాపాయిపాలెం గ్రామంలో ఖరీఫ్ సీజన్ కోసం వరి చిరుదాన్యాలు ఇవ్వడం జరిగిందని వ్యవసాయాధికారి ఐ. కాశీవిశ్వనాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 140 నుంచి 150 రోజుల కాల వ్యవధిలో ఎకరాకు 33 నుంచి 35 బస్తాల దిగుబడి ఇచ్చే ఎంటియు 1318 పొడవు రకం 5 కిట్లు, ఎంటియు 1271 రకం 6 కిట్లు ప్రాంతీయ వరి పరిశోధన కేంద్రం మారుటేరు రకం ను రైతులకు అందించడం జరిగిందన్నారు. అదే విధంగా చౌడు నెలను తట్టుకునే రకమైన ఎంసిఎం -125, ఎంసిఎం-100 రకం 145 రోజుల పంట వచ్చు సన్నబియ్యం, ఇది ఎకరాకు 33 నుండి 35 బస్తాలు దిగుబడి నిచ్చుటయేగాక పైరు వరగకుండా ఉండే రకం, వ్యవసాయ పరిశోధనా కేంద్రం మచిలీపట్నం వారి చిరు ప్రదర్శనకిట్లను గురించి రైతులకు వివరించామన్నారు. పంట వేసుకున్న రైతులు నాట్లు వేసిన తర్వాత చేలకు వచ్చు చీడపీడల ఉధృతి నుండి పంటను కాపడుకొనుటకు తగు సూచనలు ఇస్తూ, అనుకూలమైన వాతావరణంలో వేసే పంట వలన అధికదిగుబడి పొందవచ్చని రైతులకు సలహాలను ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో పాపాయిపాలెం విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్ వినయ్ కుమార్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఫిక్సిడ్ డిపాజిట్ బాండ్ పోయినది

సుబ్బాయిగూడెం గ్రామానికి చెందిన పాపట్ల.నాసర్ బాబు తండ్రి శోభనబాబు ది062924120 016411" నెంబర్ గల కో -ఆపరేటివ్ బ్యాంకు ఫిక్సిడ్ డిపాజిట్ బాండ్ సుబ్బాయిగూడెం గ్రామం నుంచి పెనుగంచి ప్రోలు మార్గమధ్యంలో పోయినది, కావున ఎవరికైనా దొరికిన ఎడల వారు ఈ క్రింది నెంబర్లను ఫోన్ చేసి ఇ చ్చిన యడల వారికీ తగిన పారితోషికం ఇవ్వబడు ను, సెల్ :-8096983378, 8096547311.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేద్కర్, ఫూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

## సంపాదకీయం

మంగళవారం 06, జులై 2021

## పొంచి వున్న పర్యావరణ ముప్పు !


వాతావరణ మార్పుల కారణంగా చోటుచేసుకుంటున్న పరిణామాల పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వాతావరణ న్యాయం (క్లైమేట్ జస్టిస్)లో భారతదేశం నాయకత్వ స్థాయికి ఎదుగుతోందని అన్నారు. ప్రధాని ఈ వ్యాఖ్యలు చేసిన కాసేపటికే వాతావరణ మార్పుల వల్ల ప్రపంచంలోనే అత్యధికంగా ప్రభావితమైన ఏడవ దేశంగా భారతదేశం నిలిచినట్టు మరో ప్రకటన వెలువడింది. దేశం పర్యావరణ విపత్తు లోకి అడుగు పెడుతోందని వాతావరణ మార్పులపై అధ్యయనం చేసే ఓ అత్యున్నత సంస్థ హెచ్చరించింది. గిరిజనులతో పాటు, వివిధ స్థానిక తెగల సమస్యలపై గళమెత్తే ప్రజాతంత్ర వాదులను, పర్యావరణ ఉద్యమకారులను మోడీ ప్రభుత్వం జైళ్లలో నిర్బంధించిన సంగతి తెలిసిందే. అదే సమయంలో మైనింగ్ సంస్కరణల్లో భాగంగా పర్యావరణ చట్టాల్లో పేర్కొన్న రక్షణ నిబంధనలకు తూట్లు పొడిచే కార్యక్రమాన్నీ కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాదే ప్రారంభించింది. ఇక మోడీ ఘనంగా చెప్పుకున్న 'క్లైమేట్ జస్టిస్' దేశంలో ఏ మేరకు అమలు జరుగుతోంది? ప్రభుత్వ విధానాలు, ప్రాజెక్టుల కారణంగా తలెత్తే పర్యావరణ సమస్యలు, వాతావరణ మార్పులకు బాధితులుగా మారే ప్రజానీకానికి ఏ మాత్రం న్యాయం జరుగుతోంది. వారి జీవనోపాధి, సహజ జీవన శైలి దెబ్బ తినకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందా?

నిజానికి, పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్న రోజు కూడా కేంద్ర ప్రభుత్వం పర్యావరణ చట్టాలను నీరుగార్చే పనిలో నిమగ్నమైంది. 1972 నాటి వన్య ప్రాణుల రక్షణ చట్టంలో కూడా మార్పులు తీసుకు రావడానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ సిద్ధమౌతోంది. పర్యావరణ పరంగా కీలకమైన ప్రాంతాల్లోనూ మౌలికవనరుల ప్రాజెక్టులు, పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటు లక్ష్యంగా ఈ కసరత్తు జరుగుతుండటం గమనార్హం. అంతేకాదు, అటవీ పరిరక్షణ చట్టాల్లోనూ మార్పులు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించింది. ఇప్పటికే ఆ దిశగా అనేక చర్యలను ప్రతిపాదించింది.

ఈ ఏడాది మార్చిలో కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ 'ప్రాజెక్టులకు సూత్రబద్ధమైన అనుమతి లభించిన తరువాత రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు అదనపు నిబంధనలను చేర్చవు' అని ప్రకటించింది. దీని అర్థం ప్రైవేటు వ్యక్తులు ఎవరైనా అటవీ ప్రాంతాల్లో ప్రాజెక్టుల కోసం ఒకసారి అనుమతులు పొందితే ఇక అధికార యంత్రాంగం జోక్యం చేసుకోదని, వారికి సర్వహక్కులు దఖలు పడతాయని చెప్పడమే! దీని ప్రభావం నేరుగా గిరిజన సమూహాల మీదా, వారి అటవీ హక్కుల మీదా పడుతుంది. దేశంలో 60 శాతం అటవీభూమి 187 గిరిజన జిల్లాల్లో విస్తరించి ఉంది. ఆ ప్రాంతాలకు చెందిన ప్రజలపై తీవ్ర ప్రభావం చూపే ఇంత కీలకమైన నిర్ణయాన్ని తీసుకునే ముందు కేంద్ర ప్రభుత్వం నామమాత్రంగా కూడా స్థానిక ప్రజల ప్రతినిధులతోనూ, వారి సంఘాలతోనూ, ప్రతినిధులతోనూ చర్చించలేదు. ఫలితంగా రాబోయే రోజుల్లో ఇది సామాజిక అసంతృప్తికి కారణం కానుంది. 'మైన్స్ అండ్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) చట్టం-1957' లో కూడా కేంద్ర ప్రభుత్వం భారీ మార్పులు చేస్తోంది. మైనింగ్ రంగంలోని కార్పొరేట్ శక్తులు ఈ మార్పులకోసం కొంత కాలంగా డిమాండ్ చేస్తున్నాయి. ఆ రంగానికి సంబంధించి ఈ మార్పులు అత్యంత ముఖ్యమైన సంస్కరణగా అధికారులు చెబుతున్నారు. త్వరలో జరిగే పార్లమెంటు సమావేశాల్లోనే దీనికి సంబంధించిన బిల్లు ముసాయిదాను ప్రవేశపెట్టనున్నారు.

మైనింగ్ రంగంలో ప్రతిపాదించిన సంస్కరణలు పర్యావరణ ఉద్యమకారుల నుండి తీవ్ర స్థాయిలో వ్యతిరేకతను ఎదుర్కొంటున్నాయి. క్యాపిటివ్-నాన్ క్యాపిటివ్ గనుల మధ్య ప్రస్తుతం ఉన్న తేడాను తొలగించడంతో పాటు ప్రభుత్వ సంస్థల పరిధిలో ఉన్న బ్లాకులను ప్రైవేటు యాజమాన్యాలకు అప్పగించడం వంటి కార్పొరేట్లకు లబ్ధి చేసే సంస్కరణలు వీటిలో ఉండటమే దీనికి కారణం. స్టాంపు డ్యూటీని ఖనిజాల విలువ ఆధారంగా ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయిస్తున్నాయి. ఒకసారి ఈ సంస్కరణలు అమలు లోకి వచ్చిన తరువాత ఖనిజాల విలువ ఆధారంగా కాకుండా భూమి కింద గని విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకుని స్టాంపు డ్యూటీని నిర్ణయించాల్సి వస్తుది. ఇది రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయంపై గణనీయంగా ప్రభావం చూపనుంది. బొగ్గు లోని బూడిద పరిమాణంపై ఇప్పటి వరకు ఉన్న ఆంక్షలను కూడా కేంద్రం తొలగించనుంది. దీంతో కాలుష్య కారకమైన చౌక బొగ్గు మార్కెట్‌ను ముంచెత్తనుంది. నాణ్యతకు సంబంధించిన ఈ కీలక నిబంధ నను తొలగించడంతో అనేక చోట్ల మైనింగ్ కార్యక్రమాలు ప్రారంభమై పెద్ద ఎత్తున పర్యావరణ సమస్యలకు దారి తీసే అవకాశం ఉంది. అండమాన్-నికోబార్, లక్షద్వీప్ అభివృద్ధి పేరిట మోడీ ప్రభుత్వం చేపట్టనున్న సంస్కరణల పట్ల పర్యావరణ నిపుణులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు. ఈ దీవుల్లోని ప్రకృతి సంపదను పూర్తిగా నాశనం చేసే విధంగా ఈ చర్యలు ఉన్నాయి. పెట్టుబడిదారీ, కార్పొరేట్ అనుకూల ప్రభుత్వం కారణంగా దేశ పర్యావరణం, సహజ వనరుల మనుగడ ఇప్పటికే ప్రశ్నార్థకంగా మారింది. పర్యావరణ న్యాయం కోసం పోరాడుతున్న వారి గొంతులు నొక్కబడుతున్నాయి. పాత నీటి వనరులను పునరుద్ధరించడం, సహజ అడవుల అభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పర్చడం ద్వారా వాతావరణాన్ని కాపాడుకోవాలన్నది ఈ ఏటి ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందేశం. ఈ లక్ష్య సాధనకు స్థానిక పౌర సమాజాలను ఎక్కడికక్కడ కలు పుకుని పోవాల్సి ఉండగా, వారిని విస్మరించడం, వారి అభిప్రాయాలకు ఏ మాత్రం విలువ ఇవ్వకపోవడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. మరోవైపు కోస్టల్ రెగ్యులేటరీ జోన్ (సిఆర్‌జడ్) నిబంధనలను పూర్తి స్థాయిలో సమీక్షించడానికి మోడీ ప్రభుత్వం అంగీకరించింది. ఈ నిబంధనలను మార్చివేయాలని పలు కార్పొరేట్ సంస్థలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో మోడీ సర్కారు ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. తీర ప్రాంత రక్షణ, అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను ఇప్పటి వరకు కోస్టల్ రెగ్యులేషన్ జోన్ నోటిఫికేషన్ (2011) ఆధారంగా నిర్ణయిస్తున్నారు. సిఆర్‌జడ్ కిందకు వచ్చే ప్రాంతాలు, అక్కడ అనుమతించడానికి వీలయ్యే అభివృద్ధి కార్యక్రమాలను ఈ నోటిఫికేషన్‌లో నిర్ధారించారు. ముంబయి మహానగర కార్పొరేషన్ రూ. 14 వేల కోట్లతో చేపట్టిన రింగ్‌రోడ్డు నిర్మాణం ఇక్కడ ప్రస్తావించాలి. పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును నీరుగార్చేలా, ప్రైవేటు వాహనాలకు ప్రాధాన్యత ఇస్తూ ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. దానితో పాటు అరేబియా సముద్రాన్ని ఆనుకుని, సముద్రం నుండి బయటపడిన భూభాగాన్ని కూడా వాడుకుంటూ ఈ నిర్మాణం సాగనుంది. నిజానికి ఈ ప్రాంతం అరుదైన మొక్కలకు వేదికగా ఉంది. వీటిని ఆధారంగా చేసుకుని మత్స్య సంపద కూడా ఇక్కడ బాగా పెరుగుతుంది. దీనితో పాటు సముద్ర ప్రాంతంలో నివసించే స్థానిక తెగలు కొన్ని తమ జీవనాధారం కోసం ఈ ప్రాంతంపైనే ఆధారపడతాయి. రోడ్డు నిర్మాణంతో ఈ జీవ చక్రం అంతా దెబ్బ తినే ప్రమాదముంది. ఇటువంటి ఉదాహరణలు దేశ వ్యాప్తంగా ఎన్నో ఉన్నాయి. వాతావరణ న్యాయం (క్లైమేట్ జస్టిస్)ను సాధిస్తున్నట్టుగా ఈ చర్యలనే మోడీ ప్రభుత్వం చెప్పుకోవచ్చుగాక. ఆచరణలో జరగుతున్నది అభివృద్ధి పేరుతో పర్యావరణ పరంగా సున్నితమైన ప్రాంతాలను భారీ ప్రాజెక్టుల నిర్మాణం కోసం కార్పొరేట్లకు పంచి పెట్టడం! ఒక్కసారి కార్పొరేట్ల పెత్తనం స్థిరపడిన తరువాత జరిగేది పర్యావరణ విధ్వంసం...భావి తరాల నిర్మూలన మాత్రమే!

# ప్రజాస్వామ్యంలో ఓటువిలువ తెలిసేదెన్నడు ?



"నేను నాదేశ ప్రజలకు కత్తి చేతికి ఇవ్వలేదు. ఓటుహక్కు ఆయుధంగా ఇచ్చాను. పోరాడి రాజులవుతారో .. అమ్ముకుని బానిసలవుతారో అది వారిచేతుల్లోనే ఉంది." అని ఏనాడో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెలవిచ్చారు. అలాగే "గుడ్లగూబ పగల చూడలేదు... కాకి రాత్రి చూడలేదు.. ఓటును అమ్ముకునే ప్రజలు ప్రగతిని, ప్రజాస్వామ్యాన్ని చూడలేరని'' అబ్దుల్ కలాం చెప్పారు. ప్రజలచేత,ప్రజల కొరకు,ప్రజలే ఎన్నిక కావడాన్ని ప్రజాస్వామ్యం అంటారని అబ్రహాం లింకన్ ఏనాడో సెలవిచ్చారు. ప్రజాస్వామిక దేశమైన మనదేశంలో అన్నిరాష్ట్రాలు భారత రాజ్యాంగాన్ని అమలుపరుస్తూ, దాననుసారంగా నడుసుకుంటూ జీవితాలను కొనసాగిస్తున్నారు. అందులో భాగాంగాన్నే మనదేశంలో కూడా వంశానుక్రమపాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకువచ్చాము. దేశ,రాష్ట్ర అభివృద్ధి అనేది..అక్కడ వుండే పాలకులమీద ఆధారపడిఉన్నది. పాలకులు ఎన్నిక కాబడాలంటే అది ఓటరు చేతుల్లో ఉంటుంది. అంటే ఒకమంచి వ్యక్తిని ఎన్నుకోవాలంటే ఓటరుయొక్క పాత్ర ఏమిటో అవగతమవుతుంది. అలాంటి సమయంలో ఓటరు ఎంతోజాగ్రత్తగా వ్యవహరించి, మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి పూనుకోవాలి. కానీ ఓటుహక్కును దుర్వినియోగ పరుచుకోవద్దు. ఓటుహక్కు అనేది మనకు భారతరాజ్యాంగం మనకిచ్చిన గొప్ప ఆయుధం. కావున దానిని సమాజాభివృద్ధికై ఉపయోగించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిఒక్కరు ఎన్నికలలో పోటీచేసే అర్హతను కలిగివుంటారు. కానీ నేడు ఎన్నో,మరెన్నో రాజకీయపార్టీలు వెలసి,ఎన్నికలలో పోటీచేసి, ఓటరుమహాశయులను వివిధ ప్రలోభాలకు గురిచేస్తూ,వారిఓట్లను కొల్లగొట్టి ప్రభుత్వ పాలననుకొనసాగిస్తుంటారు. వివిధ రాజకీయపార్టీలు తమ ప్రచారంలోభాగంగా ఒకరిపై మరొకరు విమర్శించుకుంటూ, చివాట్లు పెట్టుకుంటూ,అమలుకాని హామీలనిస్తూ,సినిమాడైలాగుల మేరలో పంచులు విసురుకుంటూ, పేదప్రజలకు ఎన్నోవాగ్దానాలను ఇస్తున్నారు. పలుప్రాంతాలలో వివిధ రాజకీయపార్టీల పక్షాన నాయకులు పోటీలో నిలబడితే,మరెంతోమంది స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తుంటారు. ఇలాంటి సందర్భంలో ఒకమంచివ్యక్తిని ఎన్నుకోవడంలో ఓటరుయొక్క ప్రాధాన్యత ఎంతుందో తెలియకనే తెలుస్తుంది. ఈసమయంలో ఓటరు దేవుళ్ళు ఆలోచించి సక్రమమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోకపోతే ఐదేళ్ళపాటు అభివృద్ధికి ఆమడదూరంలో ఉండకతప్పదు.

దేశంలో మేధావులు మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సలహాలిస్తుంటారు. కానీ ఎలా ఎన్నుకోవాలో వివరంగా చెప్పరు. మన రాష్ట్రాభివృద్ధి పాలకులపై ఆధారపడి ఉంటుంది. కావున ప్రతిఓటరు అలోచించి నిర్ణయం తీసుకోవల్సిన ఆవశ్యకత ఉంటుంది.

ఎన్నికల సమయంలో మనం ఎలా స్పందించాలి ? ఏ ఏ విషయాలను పరిశీలించాలి ?ఎలా వ్యవరించాలి ?

వీటిపై ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. రాజ్యాంగం మనకిచ్చిన వజ్రాయుధమైన ఓటుహక్కును, మనభాద్యత తెలుసుకొని అర్హులు,సమర్థులు అయినవారినే ఎన్నుకోవడం మనకర్తవ్యం. ప్రాణం పోతున్నసరే మనం చేయవలిసిన పనినిచేయకుండా మానరాదు, చేయగూడని పనిని చేయరాదు. కర్తవ్య నిర్వహణలో వెనుకంజ వేయకూడదు,మేల్కొని పరిశీలిస్తూ ఉండాలి. మన లక్ష్యం పాలనగావించేవ్యక్తి గతంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. తమ స్వార్థంకోసం, స్వతానులాభం కోసం పనిచేశాడా ?ఎన్నుకుంటే అభివృద్ధికి నోచుకుంటారా ?అనే విషయాలను పరిగణలోకి తీసుకోని ఓటుహక్కును వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈ ప్రజాస్వామ్యంలో నిస్వార్థంతో పనిచేసే వ్యక్తులకు చోటులేదు. అందరికి ఎన్నికలలో పోటీచేసి,నిస్వార్థ సేవను అందించాలనుకొన్న, అది అసాధ్యమని తెలుసు. ఎందుకంటే అంతాకూడా డబ్బుతో ముడిపడి ఉంటుంది. కొంతమంది మంచి వ్యక్తులు సమాజంకోసం స్వలాభాన్ని ఆశించకుండా పనిచేయడానికి పూనుకోని ఎన్నికలలో పోటీచేసిన వారిని ఎన్నుకునే పరిస్థితిలో ప్రజలులేరు. వీటన్నింటిని చూస్తుంటే రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉన్నత వర్గాలకు సంబంధించిన వ్యక్తులు తమకనుకూలంగా మార్చుకుంటున్నారనడంలో ఎలాంటి అబద్ధంలేదు. అందుకే మనం ప్రతివిషయాన్నీ పరిగణలోకి తీసుకోని సమస్యలపై పోరాటం చేసిన,మనకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉన్నవ్యక్తులను ఎన్నుకోవడానికి పూనుకోవాల్సిన అవసరం ఎంతైనాఉన్నది. ఇక్కడ ఆశ్చర్యకర విషయం ఏమిటంటే గ్రామీణ సమాజాలల్లో వుండే ఓటర్లకు నిరక్షరాస్యత కారణంగా ప్రజాస్వామిక విధానంపట్ల సరైన అవగాహనలేక తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోలేక పోతున్నారు అంటే ఒకకారణం ఉంటుంది. కానీ ఎంతో అక్షరాస్యత కలిగిఉండి రాజ్యాంగంపట్ల, ప్రజాస్వామిక విధానంపట్ల, ఓటుయొక్క ప్రాధాన్యత గురించి అవగాహన ఉంటుంది. కానీ వారే తమ ఓటుహక్కును వినియోగించుకోకుండా,పాలకులను ఎన్నుకోవడం దేనికి నిదర్శనమో అర్థంకాని పరిస్థితి. రాజకీయాలన్నప్పుడు ఎత్తుకుపైఎత్తులు,గెలుపుకోసం ఎన్నో సమీకరణాలను అనుసరించడం షరామామూలే. కానీ ప్రస్తుతంఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో, ప్రతివిషయాన్ని పరిశీలిస్తూ, విశ్లేషించేజ్ఞానం ఉన్నప్పుడు, ఓటింగులో పాల్గొనకపోవడం చాలా దురదృష్టకరం.

రాష్ట్రంలోవున్నా మేధావివర్గం,వివిధ దినపత్రికల ద్వారానన్నా,న్యూస్ ఛానల్స్ ద్వారానన్నా,సామాజిక మాధ్యమాల ద్వారానన్నా విశ్లేషణతో కూడిన నిర్ణయాన్ని తెలియజేస్తే అది ఓటింగ్ శాతంపెరిగి,రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుంది.

ఓటింగ్ శాతం పెరగడానికి ఎన్నికలకమిషన్ సిబ్బంది ప్రత్యేక కార్యచరణ ఏర్పాటుచేసి ఓటింగ్ శాతాన్ని పెంచడానికి పలు మార్గదర్శకాలను సూచిస్తూ ఓటర్లను చైతన్య పరచవలసిన బాధ్యత ఎంతైనా ఉంటుంది. కానీ ప్రస్తుత ఎన్నికల కమిషన్ తీరు చూస్తుంటే కేవలం ఓటింగ్ ను నిర్వహించడమే తమ బాధ్యతగా వ్యవహరిస్తున్నారన్నట్లుగా అనిపిస్తుంది. ఇంకా ఓటర్ల జాబితాలో చనిపోయినోళ్ళ పేర్లు ఉండి,బ్రతికున్న వారిపేర్లు లేకపోవడం వారి వైఫల్యానికి నిదర్శనం అని చెప్పకతప్పదు. ముందే ఓటింగ్ శాతం తగ్గుతుంటే, ఓటేయడానికి పోలింగ్ బూత్ కు వచ్చిన వ్యక్తిపేరు జాబితాలో లేదని వెనక్కిపంపడం దేనికి నిదర్శనం? ఇంత సాంకేతిక పరిజ్ఞానం ఉన్నప్పుడు అతని దగ్గరున్న ఆధారాలతో వెంటనే ఓటుహక్కును కల్పించలేరా ? స్వాతంత్రానికి ముందు ఆంగ్లేయుల పాలనలో భారతీయులందరికీ ఓటుహక్కును కల్పించాలని పోరాడిన మహానుభావులు ఎందరో ఉన్నారు. ఎందుకంటే ఓటుహక్కు ద్వారా సమర్థపాలకుడిని ఎన్నుకోవడానికి ఆస్కారం ఉంటుందని,స్వాతంత్ర్యనంతరం రాజ్యాంగపరంగా 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు వస్తుంది. దానిని ఎందుకు ఉపయోగించుకోలేక పోతున్నారు? అనే విషయాన్ని మేధావులచే పరిశోధనగావించి,విశ్లేషించి దానికిగల కారణాలను తెలుసుకొని,వాటి పరిష్కారానికి మార్గాలు అన్వేషించి, ప్రణాళికాయుతంగా పరిష్కరిస్తూ ఓటింగ్ శాతాన్ని పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు ఎన్నికల కమిషన్ పై ఎంతైనా ఉన్నది. ఈవిషయంలో చదువుకున్న ప్రతిపౌరుడు సహకరించవలసిన అవసరం ఉన్నది. అలాగే ప్రపంచంలోని పలుదేశాలలో ఓటింగ్ శాతాన్ని పెంచడానికి వారు తీసుకుంటున్న నిర్ణయాలను ఇక్కడకూడా అమలుచేయడానికి పూనుకోవాలి. ప్రాంత,రాష్ట్ర, దేశాభివృద్ధి కేవలం పాలకులపైననే ఆధారపడి ఉంటుంది. పాలకులను ఎన్నుకోవడంలో చదువుకున్నవారైతే వారిగురించి పూర్తిగా తెలుసుకొని ఉత్తమమైన వ్యక్తులను ఎన్నుకోవడానికి ఆస్కారం ఉంటుంది. కావున చదువుకున్న ప్రతి భారతీయపౌరుడు ప్రపంచంలో ఎక్కడున్నా అర్హతలను పరిశీలించి వారికి ఓటుహక్కును కల్పించి, ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించి, పాశ్చాత్య దేశాలలో వినియోగిస్తున్న "ఎలక్ట్రానికల్లి ట్రాన్స్ మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టం" ద్వారా ఓటును వినియోగించుకునేటట్లు వెసులుబాటు కల్పించి ఓటింగ్ శాతాన్ని పెంచడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

గ్రామీణ ప్రాంతాలలోనున్న నిరక్షరాస్యులకు ఓటుహక్కు యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ,ప్రేరణ కలిగించడానికి ఎలక్షన్ కమిషన్ సైతం ప్రత్యేక కార్యాచరణను రూపొందించి,ప్రణాళికాయుతంగా అమలువరునస్తూ, ప్రస్తుత సమాజంలో కొనసాగే ఎన్నికలవిధానంలో అనుసరించే పద్ధతులు... మద్యం ఏరులుగా పారించడం,విచ్చలవిడిగా డబ్బులు పంచటం,ఓటర్లను ఆకర్షించడానికి వివిధ ప్రలోభాలకు గురిచేయడం, హంగులు ఆర్భాటాలతో ప్రచార కార్యక్రమాలు చేపట్టడంలాంటి పద్ధతులకు స్వస్తిపలికే విధంగా కఠినచర్యలు తీసుకుంటూ, ఎన్నికలలో పోటీచేయాలంటే ధనవంతులకే సాధ్యమయ్యే విధానాన్ని రూపుమాపి, సమాజశ్రేయస్సు కాంక్షించి రాజకీయాలపై ఆసక్తికనబరిచే సాధారణవ్యక్తులు సైతం ఎన్నికలలో పాల్గొనే అవకాశాలను కల్పించే వాతావరణాన్ని ఏర్పాటుచేయాల్సిన బాధ్యతను ఎన్నికల కమిషన్ కు అప్పగించి, కార్యసాధనకు వారికో యంత్రాంగానికి కట్టుదిట్టంగా ఏర్పాటుచేసి,ప్రత్యేక అధికారాలను అప్పగించి,వారిపై ప్రభుత్వ అజమాయిషీ లేకుండా ఉండేటట్లు బాధ్యతలు కల్పించాల్సిన ఆవశ్యకత ప్రభుత్వంపైన ఎంతైనా ఉన్నది. అలాంటప్పుడే ఉత్తమ పాలకులు అవతరించి,అభివృద్ధికి దోహదపడే ఆస్కారం ఉంటుంది. కావున ఆదిశగా అడుగులు వేయాల్సిన అవసరం అత్యవసరమని భావించకతప్పదు. సమాజంలోని మేధావివర్గం ఐక్యకార్యాచరణను ఏర్పాటుచేసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేవిధంగా పోరాడుతూ సమసమాజ స్థాపనకు పాటుపడాలని ఆశిద్దాం.

**డా.పోలం సైదులు ముదిరాజ్,**
**డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ,**
**9441930361.**

# ఐటి సిటీగా మారుతున్న విశాఖ



విశాఖపట్టణం, జూలై 5, :విశాఖకు మరో పేరు ఉక్కు నగరం. ఆసియా ఖండంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల జాబితాలో ఉన్న విశాఖకు ఉక్కు లాంటి గర్వాన్ని బీజేపీ ప్రభుత్వం కరిగించేస్తోంది. విశాఖ ఉక్కుని ప్రైవేట్ పరం చేయాలని చూస్తోంది. ఆ ఆలోచన ఈ రోజుకు వాయిదా పడితే పడవచ్చు కానీ పూర్తిగా రద్దు చేసుకోవడం అనేది అసలు జరగదు అని ఢిల్లీ వర్గాల నుంచి వినవస్తున్న మాట. ఈ నేపధ్యంలో విశాఖ మీద జగన్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. విశాఖకు ఆయన స్టీల్ సిటీ నుంచి ఐటీ సిటీగా కొత్త రూపు ఇవ్వదలచుకున్నారు. జగన్ మొదటి నుంచి విశాఖ విషయంలోనే ఆసక్తిగా ఉన్నారు. అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన నగరంగా వైజాగ్ ఉంది. కొంచెం ఖర్చు పెట్టినా కూడా డాబుసరి నగరంగా మారుతుంది అన్నది ఆయన ఆలోచన. అందుకే పరిపాలనా రాజధానిగా విశాఖను ఆయన ప్రకటించారు. అదే విధంగా ఇపుడు ఐటీ సిటీగా కూడా విశాఖను తీర్చిదిద్దాలని భావిస్తున్నారు. ఇప్పటికే ఐటీ పరంగా విశాఖ నెమ్మదిగా ఎదుగుతోంది. గతంలో హైదరాబాద్ ఐటీకి కేంద్రంగా ఉంటే విశాఖ రెండవ స్థానంలో ఉంది. ఇపుడు విభజన ఏపీలో కచ్చితంగా విశాఖే నంబర్ వన్ కావాలి కూడా. అందుకే జగన్ విశాఖలో ఐటీ వర్శిటీనే స్థాపించనున్నారు. హైదరాబాద్ రాజధానిని ఉపాధి కేంద్రంగా అంతా భావిస్తారు. విభజన వద్దు అనుకున్నది కూడా అందుకోసమే. ఇపుడు విభజన ఏపీకి అలాంటి నగరంగా విశాఖను తీర్చిదిద్దుదామన్నది జగన్ అజెండాగా ఉంది. విశాఖకు ఉన్న పొటెన్షియాలిటీని దృష్టిలో ఉంచుకుని అటు ఐటీ పరంగా ఇటు టూరిజం పరంగా అభివృద్ధి చేస్తే ఉపాధి కల్పన సాధ్యపడుతుందని భావిస్తున్నారు. ఈ నేపధ్యంలో ఐటీ కంపెనీలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ఇచ్చి అయినా విశాఖలో ఏర్పాటు చేయించాలన్నది వైసీపీ సర్కార్ ఆలోచన. అలాగే యువత ఐటీలో నైపుణ్యం సాధించేలా శిక్షణ ఇవ్వాలని ప్రతిపాదిస్తున్నారు. ఏపీలో ఐటీకి కేరాఫ్ గా విశాఖని చేస్తే ఉపాధి కల్పన సాధ్యపడుతుందన్నది జగన్ మాస్టర్ ప్లాన్. భారతదేశాన బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ లతో పోటీ పడే స్థాయి కూడా వస్తుందని భావిస్తున్నారు. విశాఖ ఐటీ రాజధాని కావడానికి స్థానికంగా ఉన్న పరిస్థితులు అనుకూలిస్తాయి. అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు రేపటి రోజున రాజధాని కూడా విశాఖకు తరలివస్తే ఐటీకి మరింతగా ప్రోత్సాహం దక్కుతుంది. ప్రభుత్వం ప్రకటించిన ఐటీ పాలసీ కూడా కంపెనీల స్థాపనకు మేలు చేసేదిగా ఉంది. ఇక ప్రభుత్వమే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వల్ల విశాఖలో ఐటీ రంగం పరుగులు పెట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పాలి. అలాగే విద్యారంగానికి నిలయంగా విశాఖను తీర్చిదిద్దుతామని మంత్రి అవంతి శ్రీనివాసరావు అంటున్నారు. మొత్తానికి ప్రభుత్వ పెద్దల ఆలోచనలు చూస్తూంటే వైజాగ్ కి ఐటీ సిటీ కళ వచ్చేసినట్లే అనుకోవాలేమో.

# నరేంద్ర కు పెరిగిన గ్రాఫ్



గుంటూరు, జూలై 5, :టీడీపీలో నేతలకు గత 2019 ఎన్నికల నుంచి కూడా కష్టాలు కొనసాగుతున్నాయి. అనేక మంది కీలక నేతలు.. పలు కేసుల్లో ఇరుక్కుని జైలు పాలు కూడా అయ్యారు. టీడీపీ రాష్ట్ర చీఫ్ అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర.. ఇలా అనేక మంది కేసుల్లో ఇరుక్కుని.. బెయిల్‌పై బయటకు వచ్చినవారే. ఇదే విధంగా గుంటూరు జిల్లాకు చెందిన టీడీపీ దిగ్గజం, ఐదు సార్లు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కూడా ఇటీవల సంగం డెయిరీలో అవకతవకలకు పాల్పడ్డారంటూ.. సీఐడీ పోలీసులు.. ఆయనను అరెస్టు చేయడం తెలిసిందే. తర్వాత కొన్నాళ్లు ధూళిపాళ్ల నరేంద్ర జైల్లో ఉండడం.. ఆ తర్వాత ఇటీవల బెయిల్ రావడం తెలిసిందే. అయితే.. టీడీపీలో ఇప్పటి వరకు అరెస్టయి.. బెయిల్‌పై వచ్చిన నేతలకు, ధూళిపాళ్ల నరేంద్రకు చాలా తేడా ఉంది. కొల్లు రవీంద్ర ఓ హత్య కేసులోను, అచ్చెన్నాయుడును ఈఎస్ ఐ మందుల కుంభకోణానికి సంబంధించిన అవినీతిలోను అరెస్టు చేశారు. కానీ, సంగం డెయిరీ చైర్మన్‌గా ఉన్న ధూళిపాళ్ల వ్యవహారానికి వచ్చేసరికి.. వేలాది మంది రైతులకు, లక్షల కుటుంబాలకు సంబంధించిన విషయం. సంగం డెయిరీ ద్వారా ఆయన అక్రమాలకు పాల్పడ్డారని ప్రభుత్వం తెలిపింది. అయితే.. నిజంగానే ధూళిపాళ్ల నరేంద్ర అక్రమాలకు పాల్పడి ఉంటే.. రైతులు, వారి కుటుంబాలపై ప్రభావం పడి ఉండాలి. దీంతో ధూళిపాళ్ల ప్రాతినిధ్యం వహించిన పొన్నూరు నియోజకవర్గంపై అరెస్టు ప్రభావం ఖచ్చితంగా ఉండాలి. ప్రజలను ధూళిపాళ్ల నరేంద్రపై ఆగ్రహంతో ఉండాలి. కానీ, చిత్రంగా ధూళిపాళ్ల నరేంద్రపై సానుభూతి పెరగడం గమనార్హం. ఐదు సార్లు ఎమ్మెల్యేగా చేసిన ధూళిపాళ్లపై ఇప్పటి వరకు ఈ పాతికేళ్లలో ఒక్క మరక కూడా లేకపోవడం.. వివాదాలకు దూరంగా ఉండడం వంటివి ఆయనకు మంచి మార్కులు వేయిస్తున్నాయి. అంతేకాదు.. జగన్ సర్కారు దూకుడు సరికాదని.. ధూళిపాళ్ల నరేంద్ర వంటి నేతపై రాజకీయంగా ప్రజా క్షేత్రంలో ఏదైనా ఉంటే చూసుకోవాలి.. తప్ప ఇలా వ్యక్తిగత కక్షలకు దారితీసేలా వ్యవహరించడం సరికాదని అంటున్నారు. 2019 ఎన్నికలకు ముందే ధూళిపాళ్లకు వైసీపీలోకి వస్తే మంత్రి పదవి ఇస్తామని గట్టిగా ఆఫర్లు వచ్చాయి. అయితే ఆయన పార్టీ మారలేదు. ఇక ఇప్పుడు ఆయన్ను ప్రభుత్వం సంగం డెయిరీ కేసుల్లో అరెస్టు చేసినా కావాలనే టార్గెట్ చేసిందన్న సంకేతాలే ప్రజల్లోకి ఎక్కువగా వెళ్లాయి. మొత్తంగా చూసుకుంటే.. తాజా సంగం వివాదం అనంతరం..ధూళిపాళ్ల నరేంద్రకు సానుభూతి పెరిగిందనడంలో సందేహం లేదు.

# నోరుమెదపని కేవీపీ, ఉండవల్లి



విజయవాడ, జూలై 5, :వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆత్మగా చెప్పుకునే ఆయన ఒకరు. వైఎస్ వల్లనే తాను రాజకీయంగా ఇంతటి వాడయ్యానని చెప్పుకుంటే తిరిగే ఆయన మరొకరు. కానీ వైఎస్ వల్ల అంత లబ్ధిపొందిన వీరిద్దరూ ఈ సమయంలో మాత్రం నోరు మెదకపకపోవడం విమర్శలకు తావిస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డిది ఒక అధ్యాయం. ఆయన అలా వచ్చి ఇలా వెళ్లిపోయరు. దశాబ్దాలుగా రాజకీయాలు చేసినా అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్ ఒక వెలుగు వెలిగారువైఎస్ అంటే తొలుత గుర్తుకు వచ్చేది కేవీపీ రామచంద్రరావు. వైఎస్ ఆత్మగా ఈయనకు పేరు. అధికారంలో ఉన్నప్పుడు షాడో సీఎంగా కూడా వ్యవహరించేవారు. వైఎస్ పుణ్యమా అని రాజ్యసభ పదవి దక్కింది. వైఎస్ మరణానంతరం కేవీపీ రామచంద్రరావు కాంగ్రెస్ లోనే ఉండిపోయారు. ఆయన ప్రస్తుతం రాజకీయంగా క్రియాశీలకంగా లేకపోయినా వైఎస్సార్ మీద ఆరోపణలు వచ్చినప్పుడు ఈయన మౌనం వహించడం చర్చనీయాంశమైంది. ఇక మరో నేత ఉండవల్లి అరుణ్ కుమార్. వైఎస్సార్ పుణ్యమా అని తాను రాజకీయాల్లో ఎదిగానని చెప్పుకుంటారు. వైఎస్సార్ చలవ వల్లే ఉండవల్లి అరుణ్ కుమార్ రెండుసార్లు పార్లమెంటు సభ్యుడు అయ్యారు. వైఎస్సార్ అంటే పిచ్చి అభిమానం చూపుతారు. కాంగ్రెస్ లో లేకపోయినా ఈయన కూడా క్రియాశీలక రాజకీయాలకు దూరంగానే ఉన్నారు. వైఎస్ అంటే పడి చచ్చిపోయే ఉండవల్లి అరుణ్ కుమార్ కూడా నోరు మెదపడం లేదు. వైఎస్ ను విమర్శిస్తున్నా?. గత కొంత కాలంగా వైఎస్సార్ పై తెలంగాణ నేతలు మాటల తూటాలు పేలుస్తున్నా వీరిద్దరూ మాట్లాడకపోవడంపై రాజకీయంగా చర్చ జరుగుతుంది. నీటి జగడం అయినప్పటికీ వైఎస్సార్ కు మద్దతుగా నిలిచి తెలంగాణ నేతలకు కౌంటర్ ఇవ్వాల్సిన సమయంలో వీరి మూగనోము హాట్ టాపిక్ అయింది. వైఎస్ మీద పుస్తకాలు రాసి, ఆయన వర్ధంతి, జయంతుల రోజు నివాళు లర్పిస్తే సరిపోదని, ఆయనపై విమర్శలు వచ్చినప్పుడు ఖండిస్తేనే అది సరైన నివాళి అవుతుందని వీరిద్దరిని ఉద్దేశించిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విన్పిస్తున్నాయి.


## ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, ఫూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**ప్రధాన ఆశయాలు**

**సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.**

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లి మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లికి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్దిస్టులకు సేపరేట్ ఎలక్ట్రోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్కప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలి రండి...

**కమిటీల నిర్మాణం**

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది

**ఆశయాలు**

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

1. చట్టపరమైన రిజర్వేషన్స్ అమలుకు నోడల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుట.
2. ప్రైవేట్ రంగంలో నడిచే అన్ని సంస్థలలో రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయుట, వాటి వివరాలను సంస్థ నోటీస్ బోర్డులలో పెట్టి సమాచార హక్కు చట్టం (RTI Act) పరిధిలో ఉంచుట.
3. కులనిర్మూలనలో భాగంగా జనాభా గణనలో "సమతా కులం" అనే పేరు మీద ఒక కొత్త కులాన్ని చేర్చి, వారికి ఆర్థిక, సామాజిక రంగాలలో ప్రాధాన్యతను ఇస్తూ, కులాంతర వివాహం చేసుకున్నవారికి ప్రాణ, ఆస్తి, సామాజిక రక్షణ కల్పించడానికి బాధ్యత వహించడం. కులనిర్మూలన కోసం "సమతా కులమే" ఏకైక కులంగా ఉంచుట.
4. నిరుద్యోగ నిర్మూలన కొరకు 7వ తరగతి నుండి పిజి చేసిన ప్రతి నిరుద్యోగులకు వారికి ఇష్టమైన ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అవకాశాలను కల్పించుట.
5. అన్ని ప్రభుత్వ పాఠశాలలను, రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చి, అందరికి ఉచిత నిర్బంధ విద్యను అందించుట.
6. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటిస్తూ, విపత్కర పరిస్థితుల్లో కౌలు రైతు / రైతుకు నష్టపరిహారం చెల్లించుట.
7. భూమి లేని రైతులందరికి నాలుగు ఎకరాల భూమి ఇచ్చుట
8 భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రతిపౌరుడిని భాగస్వామిగా చేస్తూ దేశం వదిలి పారిపోని బహుజనులకు వారి వ్యాపార వ్యవసాయ రంగాలకు గాను రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలను) హామి లేని ఋణాన్ని కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే ఇచ్చి, చెల్లింపులనంతరం రెట్టింపు ఋణాలిచ్చి ప్రోత్సాహించుట.
9. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి చిరు ఉద్యోగి వరకు అందరూ విధిగా ప్రభుత్వా ఆసుపత్రిలోనే చికిత్స చేయించుకొనుట.
10. ప్రతి పూరిగుడిసెను విశాలమైన వీదులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పక్కా గృహాలను నిర్మించుట.
11. అన్ని సమస్యలకు మూలకారణం అయిన "మద్యపానాన్ని" పూర్తిగా నిషేదించుట.
12. మతం మారినా కులం మారదు కాబట్టి రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను ఎస్సీలకు వర్తింపచేయుట.
13. కార్మికులకు, కర్షకులకు, వలస కూలీలకు, వ్యవసాయ కూలీలకు, రూ. 50,00,000/- విధిగా జీవిత భీమాను కల్పించుట.
14. కుటీర పరిశ్రమలను పెట్టాలనే ఆసక్తివున్నవారికి మౌలిక వసతులు కల్పించి, వాటిని అద్దెకిచ్చి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుట.
15. భూమిలేని ముస్లింలకు, కిష్టియన్‌లకు మరియు హిందువులకు ఆయా సంస్థల ఆధీనంలో గల భూములను పంచుట.
16. దేవాదాయ భూములను, భూమిలేని పేద రైతులకు కౌలుకు ఇచ్చుట.
17. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను ఒక ప్రత్యేక సంస్థగా రూపొందించుట.
18. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి నమోదైన ప్రతి ఒక ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రపోర్షనేట్‌గా ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్స్‌ను ఇచ్చి ప్రోత్సాహించుట.
19. రాజకీయ, వ్యాపార, ఉద్యోగ రంగాలలో లంచం ఇచ్చే అవినీతి పరులను పాము కంటే విషపూరితమైన వ్యక్తిగా భావించుట.
20. ఎన్నికల్లో డబ్బులు పంచే వ్యక్తులను, ఆయా కుటుంబాలను ఎన్నికల్లో పోటి చేయకుండా, పోటీకి అనర్హులుగా ప్రకటించుట. రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేయుట.

**అసక్తి ఉన్నవారు సంప్రదించగలరు**

**ఆంధ్రప్రదేశ్**
డా॥ ప్రత్యూష సుబ్బారావు కన్వీనర్, 9030644440
డా॥ పి. పరమ శివన్, 9440077239
సమ్మి అప్పారావు 9440137451
అమిరిశెట్టి శ్రీధర్ 9491664469
దేవి 9394668555
యం. కమలాకర్ రావు, 9393921011
సొంటి నాగరాజు, 9959488555
కె. హనుమంత్‌రావు ముదిరాజ్ 9392004473
అనుశ్చచంద్ర ప్రసాద్ 7989747376

**తెలంగాణ**
మల్లెల రామనాథం, 9346939481
అరెపల్లి రాజేందర్, 9440918371
డా॥ గుండు కిష్టయ్య ముదిరాజ్, 9948335870
నాగుల శ్రీనివాస్ యాదవ్, 9849170810
లాల్ కృష్ణ ప్రసాద్, 9949479292
రమ్య కురుమ,
ఉప్పు సత్యనారాయణ, 8688300704
డి. గోవర్ధన్, 9963300551

**Central Working Committee Members :**
జె.బి. రాజు బహుజన IIS-vrs నిశాంత్ బహుజన
డా॥ గూడూరు సీతామహాలక్ష్మి 8008840506
గుంజి నరసింహా రావు 7995914086
దూలపల్లి వాణి 8019033885
నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs
జై భీమ్... జై ఫూలే... జై భారత్

# కమలంలో.. అసమ్మతి, అసంతప్తి, అభిజాత్యం, అహంకారం

అధికారం ఒక్కటే రాదు. దానితో పాటు కొన్ని అవలక్షణాలను కూడా తీసుకొొస్తుంది. వాటిల్లో ముఖ్యమైనవి?అసమ్మతి, అసంతప్తి, అభిజాత్యం, అహంకారం. వీటి వల్లే ఎంతో కష్టపడి తెచ్చుకున్న అధికారం చివరికి పార్టీకి తలనొొప్పులు, చికాకులు తెప్పిస్తుంది. అంతిమంగా అధికారం కనుమరుగవుతుంది. సుదీర్ఘకాలం అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రాల్లో అధికారంలో కొనసాగిన హస్తం పార్టీకి ఈ ఇబ్బందులు బాగా తెలుసు. వివిధ రాష్టాల్లో ఏర్పడిన అంతర్గత కలహాలను చక్కబెట్టేందుకు గతంలో జి.కె.మూపనార్, గులాం నబీ ఆజాద్, దిగ్విజయ్ సింగ్, ప్రణబ్ ముఖర్జీ వంటి ట్రబుల్ షూటర్లు ఉండేవారు. వీరికి ప్రజాబలం పెద్దగా లేనప్పటికీ తెరచాటు వ్యవహారాలను చక్కబెట్టగల నైపుణ్యం ఉండేది. అందుకే వారికి పార్టీలో ప్రాధాన్యం లభించేది.ఇప్పుడు కమలం పార్టీ ఇలాంటి గడ్డు పరిస్థితినే ఎదుర్కొంటోంది. ఇటు హస్తినలో, అటు వివిధ రాష్టాల్లో బీజేపీ అధికారంలో ఉంది. ప్రస్తుతానికి అయితే నరేంద్ర మోదీ నాయకత్వానికి ఎదురులేదు. కానీ అదే సమయంలో అధికారంలో ఉన్న కీలక రాష్టాల్లో అసమ్మతి గళాలు బలంగానే వినపడుతున్నాయి. కొన్నిచోట్ల అధిష్టానమే అసమ్మతిని పరోక్షంగా ప్రోత్సహిస్తుందన్న ఆరోపణలు లేకపోలేదు. దేశానికి, పార్టీకి కీలకమైన గుండెకాయ వంటి యూపీలో పార్టీ పరిస్థితి సజావుగా లేదు. వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చిల్లో ఇక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సిఉంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పనితీరుపై మోదీకి భిన్నాభిప్రాయం ఉంది. ఆయనను పదవి నుంచి తొలగించాలన్న యోచన సైతం మోదీకి ఉందని చెబుతున్నారు. మోదీ-యోగి ఎడమొహం పెడమొహం అన్నట్లుగా పరిస్థితి ఉంది.ఇటీవల జూన్ 5న యోగి పుట్టినరోజు సందర్భంగా యోగికి మోదీ కనీసం శుభాకాంక్షలు కూడా చెప్పలేదంటే పరిస్థితిని అర్థంచేసుకోవచ్చు.తాజాగా గతంలో గుజరాత్ లో తన వద్ద పని చేసిన ఐఏఎస్ అధికారిని యూపీ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించడం యోగికి ముందు మిాదకారం చల్లినట్లయింది. ఆయనను అప్పటికప్పుడు శాసనమండలికి నామినేట్ చేయించారు. ఇది యోగికి మింగుడుపడని పరిణామమని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. క్షిణాదిన బీజేపీకి గుండెకాయ వంటి కర్ణాటకలోనూ కమలం కష్టాలు ఎదుర్కొంటోంది. ముఖ్యమంత్రి యడ్యూరప్పకు అధిష్టానం పొగ పెడుతోంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నళిన్ నాయకత్వ మార్పు ఉండదని చెబుతున్నా, సీనియర్ మంత్రి కె.ఎస్.ఈశ్వరప్ప అందుకు విరుద్ధంగా మాట్లాడుతున్నారు. సీఎం వ్యతిరేక వర్గానికి బీజేపీ జాతీయ ప్రదాన కార్యదర్శి బి.ఎల్. సంతోష్ మద్దతిస్తున్నారు. దాదాపు 17 శాతం గల లింగాయత్ వర్గానికి నాయకుడైన యడియ్యూరప్పను తొలగించడం అంత తేలికైన విషయం కాదు. అయినప్పటికీ హైమాండ్ ఆయనకు వ్యతిరేకంగా పావులు కదుపుతూనే ఉంది.అతిపెద్ద రాష్టాల్లో ఒకటైన మధ్యప్రదేశ్ కు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న శివరాజ్ సింగ్ చౌహాన్ పరిస్థితి కూడా ఏమంత బాగా లేదు. హోంమంత్రి సరోత్తం మిశ్రా సీఎంకు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారు. మరో మంత్రి వి.డి.శర్మ సైతం ఇదే బాటలో ఉన్నారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు నరేందర్ సింగ్ తోమర్, థావర్ చంద్ గెహ్లోత్ కూడా సీఎంకువ్యతిరేకంగా దిల్లీలో చక్రం తిప్పుతున్నారు. పార్టీ జాతీయ కార్యదర్శి కైలాస్ విజయ వర్గీయ పేరును కొందరు కొత్త సీఎం పదవికి ప్రచారం చేస్తున్నారు. ఇక ఈశాన్య రాష్ట్రమైన త్రిపురలో దశాబ్దాల సీపీఎం పాలనకు చరమగీతం పాడి అధికారం అందుకున్న కమలం పార్టీలో లుకలుకలు మొదలయ్యాయి. ముఖ్యమంత్రి బిప్లవ్ దేవ్ పై ఏకంగా ఆరుగురు శాసనభ్యులు తిరుగుబాటు బావుటా ఎగురవేస్తున్నారు. మాజీ మంత్రి సుదీప్ రాయ్ బర్మన్ నాయకత్వంలో వీరు హస్తిన వెళ్లి పార్టీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డాను కలిశారు. సీఎం పనితీరుపై వ్యతిరేకతను వ్యక్తం చేశారు. దీంతో అక్కడ పరిస్థితిని చక్కదిద్దే బాధ్యతను జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ఎల్. సంతోష్ కు బీజేపీ నాయకత్వం అప్పగించింది. వచ్చే ఏడాది ఎన్నికలను ఎదుర్కోనున్న ఉత్తరాఖండ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ లలోనూ బీజేపీ పరిస్థితి పైకి అనుకున్నంతగా గొప్పగా ఏమీ లేదు. అసమ్మతి గళాలు వినపడుతూనే ఉన్నాయి. ఇవి కమలనాథులకు కంటిమీద కునుకు లేకుండా చేయిస్తున్నాయి.

# రెండేళ్లలో 75 శాతం ప్రజలు ఖుషీ

విజయవాడ, జూలై 5, :ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ఆశించినట్లే జరుగుతోంది. మే చివరి నాటికి రెండేళ్ల పరిపాలన పూర్తయింది. దీనిపై జూన్ రెండో వారంలో అభిప్రాయ సేకరణ పేరిట అంతర్గతంగా చేయించుకున్న సర్వే ఒకటి నిర్వహించారు. ఆ ఫలితాలు పార్టీ నాయకత్వంలో జోష్ నింపుతున్నాయి. దాదాపు ప్రతిపక్షాలన్నీ ఏకమై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపైనా, వైసీపీ ప్రభుత్వంపైనా పోరాటం సాగిస్తున్నాయి. ప్రతి అంశంలోనూ ప్రభుత్వ వైఖరిని తప్పు పడుతూ రచ్చ చేస్తున్నాయి. మీడియా సంగతి చెప్పనే అక్కర్లేదు. రంధ్రాన్వేషణ చేస్తూ తప్పులను భూతద్దంలో వెతికి మరీ ప్రసారం చేస్తున్నాయి తెలుగుదేశం పార్టీ అనుకూల మీడియా సంస్థలు. నిజానికి ప్రతిపక్షాల సమరం కంటే ఈ సంస్థల పోరాటమే ఎక్కువైపోయింది. ఈ నేపథ్యంలో వైసీపీ సర్వే ఆ పార్టీ క్యాడర్ కు చల్లని కబురు చెప్పింది. ప్రతిపక్షాల ప్రచారం ప్రభావం ప్రజలపై ఏమాత్రం పడటం లేదనేది సర్వే సారాంశం. పైపెచ్చు ప్రజలు గత ప్రభుత్వం కంటే సంతృప్తిగానే ఉన్నారనేది సర్వే తేల్చిన అంశంగా చెబుతున్నారు. అయితే దీనిని ప్రశాంత్ కిశోర్ టీమ్ నిర్వహించిందా? లేక వైసీపీ స్వయంగా తన మీడియా ద్వారా నిర్వహించిందా? అన్న వివరాలు తెలియరావడం లేదు.రెండేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వ నిర్ణయాలు అనేకం వివాదాస్పదంగానే మిగిలాయి. పర్యవసానాలు ఆలోచించకుండా , ముందు వెనకలు చూడకుండా ముఖ్యమంత్రి ఆలోచనలు అమలులో పెట్టడానికి ప్రయత్నించి ప్రభుత్వం అనేకసార్లు భంగపాటుకు గురైంది. సంక్షేమ పథకాలు మినహాయిస్తే, తీసుకున్న నిర్ణయాలు చాలా వరకూ అమలు కూడా కాలేదు. ప్రాథమిక విద్య నుంచే ఇంగ్లిషు మీడియం, మూడు రాజధానులు, శాసనమండలి రద్దు వంటి విధానపరమైన అంశాల్లో ఇప్పటికే తలబొప్పి కట్టింది. న్యాయస్థానాలు అడుగడుగునా అడ్డు తగులుతున్నాయి. రాజ్యాంగ విరుద్దంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని ఆక్షేపిస్తున్నాయి. వీటికి పెద్ద ఎత్తున మీడియాలో ప్రచారం లభిస్తోంది. అయితే ప్రజలు వీటిని పట్టించుకోవడం లేదని జగన్ మోహన్ రెడ్డి పరిపాలన బాగుందంటూ కితాబునిస్తున్నారంటూ వైసీపీ సర్వే చెబుతోంది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలకు గాను నలభై అయిదు నియోజకవర్గాల్లో సర్వే సాగింది. ఇందులో ముప్పైఅయిదు గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలు, పది పట్టణ ప్రాంత నియోజకవర్గాలు ఉన్నట్లు తెలిసింది.సర్వేలో తమ అభిప్రాయాలు వెల్లడించిన వారిలో 75శాతం మంది ప్రజలు పాలనపై సంతృప్తిని వ్యక్తం చేశారనేది వైసీపీ వర్గాల మాట.రెండేళ్ల పాలన తర్వాత ప్రజల్లో 75 శాతం మంది ప్రభుత్వంపై విశ్వాసం ప్రకటించడమంటే చిన్న విషయం కాదు.అదే నిజమైతే ప్రధాన ప్రత్యర్థి అయిన తెలుగుదేశం ఆత్మావలోకనం చేసుకోవాల్సి ఉంటుంది. పరిపాలన మొదలైన తొలి నాటి నుంచే వైసీపీని టీడీపీ టార్గెట్ చేస్తూ వస్తోంది. అవినీతి, అప్పుల సంక్షోభం రెండూ అస్త్రాలుగా చేసుకుంటూ ఎడతెగని సమరం సాగిస్తోంది. దీని ప్రభావం ప్రజలపై పడలేదంటే టీడీపీ తన వ్యూహాన్ని మార్చుకోవాల్సి ఉంటుంది. తెలుగుదేశాన్ని మీడియాను కలగాపులగం చేసి వైసీపీ చేస్తున్న ప్రచారం వల్ల ప్రతిపక్షాల ఆరోపణలను ప్రజలు విశ్వసించడం లేదనిపిస్తోంది. ముఖ్యంగా ప్రతి చిన్న విషయానికి తెలుగుదేశం చేసే ఓవరాక్షన్ జగన్ కు అడ్వాంటేజ్ అవుతోంది. పరిపాలనలో కుదురుకోకుండానే నిరంతరం ఫిర్యాదులు, న్యాయపోరాటాలతో ప్రభుత్వాన్ని చికాకు పరచాలని తెలుగుదేశం ప్రయత్నించింది. 51 శాతం పైగా ప్రజల మద్దతు తో గెలిచిన జగన్ కు ఈ విపక్ష అత్యుత్సాహం కలిసి వచ్చింది. ప్రతిపక్షాల పోరాటంలోని హేతుబద్ధతపై ప్రశ్నలు మొదలయ్యాయి. ఒకవేళ వైసీపీ చెబుతున్న సర్వే విషయాలే నూటికి నూరుపాళ్లు పక్కాగా తేలితే మాత్రం ఇప్పట్లో విపక్షాల ఆశలు ఏపీలో నెరవేరవనే చెప్పవచ్చు. సర్వేలో ప్రజలు వైసీపీకి కూడా షాకిచ్చే కొన్ని నిజాలు చెప్పినట్లు తెలుస్తోంది. రాష్ట్రం అధికంగా అప్పులు చేస్తున్న విషయం ప్రజలకు తెలుసు. అంతేకాకుండా అభివృద్ధి నిధులు తగినంత కేటాయించడం లేదనే విషయంపైనా మధ్యతరగతి కి మాత్రమే కాదు, పేద వర్గాలకూ అవగాహన ఏర్పడింది. అయితే గతంలో తెలుగుదేశం హయాంలోనూ అప్పులు చేశారు. అవి నాయకుల మామూళ్లుగా మారిపోయాయి. ఇప్పుడు చేస్తున్న అప్పులు సంక్షేమ పథకాల రూపంలో తమకు వస్తున్నాయనేది ప్రజలు అనుకుంటున్నారనేది సర్వే సారాంశం. ప్రజల అభిప్రాయాలను రికార్డు చేసుకుని వైసీపీ అధిష్టానానికి ఈ నివేదిక అందించారు. ఆస్తుల విలువలు పడిపోవడం, ఉద్యోగ కల్పనలో లోపాలు వంటివి ప్రజల్లో 25 శాతం మంది అసంతృప్తికి కారణమని తెలుస్తోంది. అయితే సర్వేను ఏ విధానంలో నిర్వహించారు? శాంపిల్ పరిమాణమెంత? నిర్వహించిన వారు నిపుణులైన సెఫాలజిస్టులా? లేక గ్రామ వాలంటీర్ల ఆధ్వర్యంలో నమూనాలు సేకరించారా? అన్న విషయాలు తెలియాల్సి ఉంది. వాటి మీదనే సర్వే సాధికారత ఆధారపడుతుంది.

# అప్రూవర్ గా చెరుకూరి... నారాయణకు సినిమానే

గుంటూరు, జూలై 5, :రాజధాని భూముల వ్యవహారం తెలుగుదేశం పార్టీ నేతల మెడకు చుట్టుకునేలా ఉంది. ముఖ్యంగా అప్పటి మున్సిపల్ మంత్రి నారాయణకు ఇబ్బందులు తప్పేలా లేవు. నారాయణను త్వరలోనే అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని తెలుస్తోంది. నారాయణను విచారించాలని ఇప్పటికే హైకోర్టులో సీఐడీ అధికారులు పిటీషన్ దాఖలు చేశారు. అమరావతి భూముల విషయంలో నారాయణ కీలక పాత్ర పోషించారని సీఐడీ దర్యాప్తులో వెల్లడయింది.సీఆర్డీఏ చెరుకూరి శ్రీధర్ రాజధాని వ్యవహారంలో కీలకంగా మారారు. చెరుకూరి శ్రీధర్ గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా అప్పుడు ఉన్నారు. ఆయనను చంద్రబాబు ప్రభుత్వం సీఆర్డీఏ కమిషనర్ ఛైర్మన్ గా నియమించారు. ఆయన నేతృత్వంలోనే రాజధాని భూముల సేకరణ జరిగింది. అప్పటి మంత్రులు నారాయణ, ప్రత్తిపాటి పుల్లారావులు దగ్గరుండి ల్యాండ్ పూలింగ్ వ్యవహారాలను పరిశీలించారు.ఇప్పుడు తాజాగా చెరుకూరి శ్రీధర్ ను సీఐడీ అధికారులు విచారించారు. ఆయనను ఈ కేసులో సాక్షిగా సీఐడీ పేర్కొంది. ఆయన స్టేట్ మెంట్ ను రికార్డు చేశారు. తుళ్లూరు మండలంలో రెవెన్యూ రికార్డులను మాయం చేశారు. ఈ మాయం వెనక కూడా నారాయణ హస్తం ఉందని భావిస్తున్నారు. తనకు తెలియంకుడానే రహస్యంగా వారు రికార్డులు తెప్పించుకున్నారని చెరుకూరి శ్రీధర్ విచారణలో వెల్లడించారు.2014లోనే రికార్డులు మాయం అయ్యాయని, ల్యాండ్ పూలింగ్ మాత్రం 2015లో ప్రారంభమయిందని చెరుకూరి శ్రీధర్ చెప్పారు. అంతే కాకుండా ఎస్సీఎస్టీ యాక్టుకు విరుద్ధంగా అసైన్డ్ మెంట్ ల్యాండ్ విషయంలో జీవో 41ని తెచ్చారన్నారు. ఇది చట్టవిరుద్ధమేనని చెప్పారు. చెరుకూరి శ్రీధర్ స్టేట్ మెంట్ మొత్తం నారాయణ చుట్టూనే తిరిగింది. ఈ భూముల కుంభకోణానికి ఆయనే ప్రధాన బాధ్యుడిగా చేస్తూ ఆయన సీఐడీ అధికారులకు చెప్పడంతో నారాయణకు ఇక కష్టాలు తప్పేట్లు లేవు. నారాయణ గత కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.

# భీమిలీలో టీడీపీకి కలిసొొచ్చే కాలమే

విశాఖపట్టణం, జూలై 5, :విశాఖ జిల్లాలో భీమిలీ నియోజకవర్గం అత్యంత ప్రతిష్టాత్మకమైనది. తెలుగుదేశానికి కంచుకోట. ఈ నియోజకవర్గంలో చివరి నిముషంలో టికెట్ తెచ్చుకున్నా కూడా అవతల పార్టీ అభ్యర్ధికి మూడు చెరువుల నీళ్ళు తాగించే సామర్ధ్యం టీడీపీ అభ్యర్ధికి ఉంటుంది. దానికి అచ్చమైన ఉదాహరణ మాజీ ఎంపీ సబ్బం హరి. 2019 ఎన్నికల్లో ఆయన లాస్ట్ మినిట్ లో భీమిలీ నుంచి పోటీ చేసినా కేవలం తొమ్మిది వేల ఓట్ల తేడాతోనే ఓటమి పాలు అయ్యారు. అది కూడా వైసీపీకి ఎంతో ఊపు ఉన్న పరిస్థితుల్లో అవంతి శ్రీనివాస్ కి సొంత బలం ఉన్నచోట అన్ని ఓట్లు వచ్చాయి. అలాంటి భీమిలీలో హరి మరణం తరువాత ఇంచార్జి లేకుండా పోయారు. ఇపుడు మాజీ ఎంపీపీని తెచ్చి ఇంచార్జిని చేశారు. భీమిలీలో బలమైన సామాజిక వర్గంగా కాపులు ఉన్నారు. ఇప్పటికి నాలుగు సార్లుగా ఆ సామాజిక వర్గం నుంచే వరసగా ఎమ్మెల్యేలుగా గెలుస్తున్నారు. దాంతో టీడీపీ కూడా మరోసారి ఆ వర్గానికే పెద్ద పీట వేసింది. సబ్బం హరి వెలమ సామాజికవర్గానికి చెందిన నేత. ఇపుడు అవంతి శ్రీనివాసరావుకు ధీటు అయిన కాపు నేతను టీడీపీ ఎంపిక చేసింది. గతంలో టీడీపీలో ఉంటూ ఎంపీపీగా గెలిచిన కోరాడ రాజబాబు ప్రజారాజ్యం నుంచి 2009 ఎన్నికల్లో భీమిలీ ఎమ్మెల్యే అభ్యర్ధిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తరువాత వైసీపీలో చేరిన ఆయన టికెట్ దక్కకపోవడంతో టీడీపీలోకి తిరిగి వెళ్లిపోయారు. ఇన్నాళ్ళకు ఆయనకు అవకాశం వచ్చిందని క్యాడర్ ఆనందిస్తున్నారు.అయితే భీమిలీ సీటు మీద చాలా మంది కన్ను ఉంది. రాజబాబుని ఈ రోజుకు ఇంచార్జిగా నియమించినా భవిష్యత్తుల్లో మార్పుచేర్పులు ఉంటాయని కూడా అంచనా వేస్తున్నారు. మత్స్య కారుల కోటాలో తనకు సీటు ఇవ్వాలని టీడీపీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గంటా నూకరాజు కోరుకుంటున్నారు. అదే విధంగా టీడీపీ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ కూడా భీమిలీ నుంచి పోటీ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు 2024 నాటికి టీడీపీలో చురుకుగా ఉంటే ఆయనకే టికెట్ అన్న మాట కూడా ఉంది. వీరందరి కంటే కూడా బాలయ్య చిన్నల్లుడు భరత్ కూడా ఇదే సీటు మీద కన్నేశారని టాక్ నడుస్తోంది.భీమిలీలో వైసీపీ మరోసారి గెలవాలి అంటే కష్టపడాల్సి ఉంటుందని అంటున్నారు. ఇటీవల జరిగిన లోకల్ బాడీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్ధులు పెద్ద సంఖ్యలో గెలిచారు. అలాగే కార్పోరేషన్ ఎన్నికల్లో కూడా ఎనిమిది డివిజన్లకు గానూ అయిదు టీడీపీ పరం అయ్యాయి. నాయకులతో పని లేకుండా బలమైన క్యాడర్ ఇక్కడ టీడీపీకి ఉంది. దాంతో ఎన్నికల నాటికి అనుకూలంగా గాలి వీస్తే భీమిలీలో మరోమారు సైకిల్ జోరుగా సాగడం ఖాయమని అంటున్నారు. ఏది ఏమైనా అవంతి ఇప్పటినుంచే తన నియోజకవర్గం మీద ఒక కన్ను వేసి ఉండకపోతే మాత్రం చేజేతులా సీటు కోల్పోవలసి ఉంటుందని కూడా అంటున్నారు.

# వైసీపీ, రఘురామ మధ్యలో బీజేపీ




ఏలూరు, జూలై 5 :రఘురామ కృష్ణరాజు విషయంలో వైసీపీ సీరియస్ గా ఉంది. ఇటీవల స్పీకర్ కు మరోసారి ఆయన పై అనర్హత వేటు వేయాలని లేఖ రాసింది. దీనిపై కూడా స్పందన రాకపోతే కేంద్ర ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకోవడానికి సిద్ధమవ్వాలని వైసీపీ అగ్రనాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీని, పార్టీ అధినేతకు వ్యతిరేకంగా ఎన్ని కామెంట్స్ చేస్తున్నా రఘురామ కృష్ణరాజుపై చర్యలు తీసుకోకపోవడంపై జగన్ సయితం అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.జగన్ తన ఢిల్లీ పర్యటనలోనూ రఘురామ కృష్ణరాజు విషయాన్ని చర్చించారు. తమ పార్టీకి చెందిన ఎంపీ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ గత ఏడాది జులై 3న లోక్ సభ స్పీకర్ ను వైసీపీ నేతలు కోరారు. అయితే ఇంత వరకూ దానిపై చర్యలు తీసుకోలేదు. అంతటితో ఆగకుండా పదకొండు నెలల తర్వాత పిటిషన్‌ను సివిల్ ప్రొసీజర్ కోడ్ 1908 ప్రకారం సవరించాలని కోరుతూ స్పీకర్ కార్యాలయం నుంచి నోటీసు రావడాన్ని వారు అభ్యంతరం చెబుతున్నారు.జాప్యం చేయాలనే ఇలా చేస్తున్నారన్న అసహనం వైసీపీలో వ్యక్తమవుతోంది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రఘురామ కృష్ణరాజుపై చర్యలు తీసుకోవాల్సిందేనం టున్నారు వైసీపీ నేతలు. ఈ జాప్యం కె. మేఘచంద్ర సింగ్ వర్సెస్ మణిపూర్ అసెంబ్లీ స్పీకర్ కేసులో సుప్రీంకోర్టు వెల్లడించిన తీర్పునకు విరుద్ధమవుతుందని వైసీపీ నేతలు చెబుతున్నారు. అనర్హత పిటీషన్ లను మూడు నెలల సమయంలోగా పరిష్కరించాల్సి ఉన్నా ఏడాది గడుస్తున్నా అతీగతీ లేదంటున్నారు. మరోవైపు రఘురామ కృష్ణరాజు పార్టీని, ప్రభుత్వాన్ని రోజు ఇరుకునపెడుతుండటంతో ఇక తాడో పేడో తేల్చుకోవాలని సిద్ధమయ్యారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం పెద్దలపై వత్తిడి తేవాలని భావిస్తున్నారు. తమకు కావాల్సినప్పుడు ఉపయోగించుకునే కేంద్రం పెద్దలు, తమకు అవసరమైనప్పుడు ఉపయోగపడటం లేదన్న ఆగ్రహంతో ఉన్నారు. మొత్తం మీద రఘురామ కృష్ణరాజు వ్యవహారం బీజేపీకి, వైసీపీకి మధ్య స్నేహం చెడే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# తల్లీ బిడ్డా క్షేమం...



కరోనా గురించి భయాలు గర్భిణులకు ఎక్కువ. వ్యాక్సిన్ వేయించుకోవాలా, ప్రసవం వరకూ ఆగాలా? కృత్రిమ గర్భధారణ సురక్షితమేనా?... ఇలాంటి లెక్కలేనన్ని అనుమానాలు, అయోమయాలూ గర్భిణులను వేధిస్తూ ఉంటాయి. అయితే గర్భిణులు కరోనా గండాన్ని తేలికగా గట్టెక్కే వీలుంది అంటున్నారు గైనకాలజిస్టులు!

గర్భిణులకు కరోనా సోకడం ప్రమాదకరం అనేది అపోహ. కరోనా సోకినంత మాత్రాన భయాందోళనలకు గురి కావలసిన అవసరం లేదు. మిగతా వారికి అనుసరించే చికిత్సా విధానమే గర్భిణులకూ వర్తిస్తుంది. కరోనా సోకిన గర్భిణుల్లో 80% మందిలో లక్షణాలు కనిపించవు. కొవిడ్ పాజిటివ్ రిపోర్ట్ వచ్చినా వీరిలో లక్షణాలు బయల్పడవు. మిగతా 20% మందిలో మోడరేట్, సివియర్ పరిస్థితి ఉండే వీలుంది. కేవలం 5% మంది గర్భిణులే అత్యంత తీవ్రమైన క్రిటికల్ దశకు చేరుకుంటూ ఉంటారు. అయితే కొవిడ్ సోకిన గర్భిణుల విషయంలో వారి జెస్టేషనల్ పీరియడ్‌ను పరిగణలోకి తీసుకుని చికిత్స కొనసాగించవలసి ఉంటుంది.

ఫస్ట్ ట్రైమెస్టర్: మొదటి మూడు నెలల (ఫస్ట్ ట్రైమెస్టర్)లో లక్షణాలు బయల్పడని కొవిడ్ గర్భిణులకు ప్రత్యేక కొవిడ్ చికిత్స అవసరం ఉండదు. 14 రోజుల పాటు ఐసొలేషన్‌లో ఉంటే సరిపోతుంది. ఒకవేళ దగ్గు, జ్వరం లాంటివి మొదలైతే పారాసిటమాల్, దగ్గు మందులు తీసుకోవచ్చు. అయితే లక్షణాలు మరింత ముదిరి జ్వరం తగ్గకుండా పెరుగుతూ, ఆయాసం, కీళ్లనొప్పులు లాంటివి మొదలైతే లక్షణాల తీవ్రతను బట్టి, దశను అంచనా వేసి, అందుకు తగిన చికిత్స అందించవలసి ఉంటుంది.

సెకండ్ ట్రైమెస్టర్: ఈ దశలో కూడా లక్షణాలు స్వల్పంగా ఉంటే కంగారు పడవలసిన అవసరం లేదు. కేవలం లక్షణాలు తీవ్రమై మోడరేట్‌గా మారినప్పుడు మాత్రమే కొవిడ్ చికిత్స అవసరం పడుతుంది. కొవిడ్ చికిత్సలో మధ్యస్తం (మోడరేట్) అనేది కీలక దశ. ఆరోగ్య పరిస్థితి ఈ దశ నుంచి దిగువకు దిగి రావచ్చు, మరింత తీవ్రమై సివియర్ దశకూ ఎదగవచ్చు. కాబట్టి ఈ దశలో ఉన్న గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తూ, చికిత్స అందించవలసి ఉంటుంది. మోడరేట్ దశకు చేరుకున్న వాళ్లు ఆస్పత్రిలో చేరవలసి రావచ్చు. సివియర్ లేదా క్రిటికల్ దశకు చేరుకున్నవాళ్లకు ఐసియు అడ్మిషన్ అవసరం అవుతుంది.

థర్డ్ ట్రైమెస్టర్: మొదటి ట్రైమెస్టర్‌తో పోలిస్తే, చివరిదైన థర్డ్ ట్రైమెస్టర్ గర్భిణులకు రిస్క్ ఎక్కువ. వీరిలో ఇతరత్రా ఆరోగ్య సమస్యలు ఉన్నాయేమో గమనించుకోవాలి. బిఎమ్ఐ (బాడీ మాస్ ఇండెక్స్) ఎక్కువగా ఉన్నా, మధుమేహం, గర్భధారణతో తలెత్తే జెస్టేషనల్ డయాబెటిస్, హైపర్‌టెన్షన్, అనీమియా మొదలైన ఆరోగ్య సమస్యలు కలిగిన గర్భిణుల్లో కొవిడ్ ఇన్‌ఫెక్షన్ తీవ్రమై, లక్షణాలు కూడా తీవ్రరూపం దాలుస్తాయి. కాబట్టి ఈ కోవకు చెందిన వాళ్లను ఐసియులో ఉంచి చికిత్స అందించవలసి ఉంటుంది.

మధుమేహం ఉన్న గర్భిణులు

ముందు నుంచీ మధుమేహం కలిగి ఉండి, గర్భం దాల్చిన వాళ్లు ఉంటారు. గర్భం దాల్చిన తర్వాత మధుమేహం తలెత్తిన వారూ (జెస్టేషనల్ డయాబెటిస్) ఉంటారు. ముందు నుంచీ మ?ధుమేహం కలిగి ఉన్న మహిళలు, మందులతో షుగర్‌ను అదుపులోకి తెచ్చుకుని, ఆ తర్వాతే గర్భధారణను ప్లాన్ చేసుకోవాలి. కొన్ని రిస్క్ ఫ్యాక్టర్ల ఆధారంగా కొందరు మహిళలకు గర్భం దాల్చిన తర్వాత మధుమేహం మొదలవుతుంది. ఏదైమైన్నప్పటికీ మధుమేహం అనేది కొమార్బిడ్ స్థితి కాబట్టి, ఇన్‌ఫెక్షన్ సోకే అవకాశాలూ, సోకిన ఇన్‌ఫెక్షన్లు తీవ్రమయ్యే అవకాశాలు ఎక్కువ. కాబట్టి వీళ్లకు రిస్కులూ ఎక్కువే. పైగా మధుమేహం కలిగిన గర్భిణులు ఊబకాయులుగా ఉంటారు. కొవిడ్ చికిత్సలో భాగంగా స్టిరాయిడ్లు ఇవ్వడం, వాటి మూలంగా రక్తంలో చక్కెర మోతాదులు అదుపు తప్పడం సహజం. కాబట్టి చికిత్స సమయంలో ఇచ్చే స్టిరాయిడ్లు, పెరుగుతున్న చక్కెర స్థాయిలను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ, పెరిగే చక్కెరకు తగ్గట్టు ఇన్సులిన్ మోతాదును పెంచుకుంటూ, కొవిడ్ చికిత్స కొనసాగించవలసి ఉంటుంది.

కొవిడ్ వాతావరణంలో కృత్రిమ గర్భధారణ?

గర్భధారణకు కొవిడ్ ఇన్‌ఫెక్షన్‌కూ సంబంధం లేదు. కొవిడ్ కాలం కొనసాగుతున్నంత మాత్రాన గర్భధారణను వాయిదా వేసుకోవలసిన అవసరం లేదు. కొవిడ్ పాండమిక్ గురించి, వ్యాక్సిన్ గురించి గర్భధారణను వాయిదా వేసుకోవలసిన అవసరం లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పష్టం చేసింది. ఈ సమయంలో గర్భం దాల్చినా, దాల్చకపోయినా ఆందోళన చెందవలసిన అవసరం లేదు. గర్భధారణకూ కొవిడ్ ఇన్‌ఫెక్షన్ సోకడానికీ సంబంధం లేదు కాబట్టే కృత్రిమ గర్భధారణ విధానాలు కూడా కొనసాగుతూ ఉన్నాయి. అయితే వ్యాక్సిన్ తీసుకోవాలనే ఆలోచన ఉన్నవాళ్లు వ్యాక్సిన్ తీసుకున్న రెండు వారాల తర్వాతే కృత్రిమ గర్భధారణ విధానాలను ప్రయత్నించాలి. అండాల సేకరణ, పిండాన్ని గర్భంలో ప్రవేశపెట్టడం మొదలైన విధానాలను మహిళలు కొవిడ్ వ్యాక్సిన్ తీసుకున్న రెండు వారాల తర్వాతే చేయడం జరుగుతోంది.

వ్యాక్సిన్‌తో తలెత్తే జ్వరం, కీళ్లనొప్పులు మొదలైన దుష్ప్రభావాలతో కృత్రిమ గర్భధారణను వాయిదా వేసుకోవలసి వస్తే, ఐవిఎఫ్ క్యాన్సిలేషన్ ఖర్చులు పెరగడం, వ్యాక్సిన్ వేయించుకున్న తర్వాత ఐవిఎఫ్ ద్వారా దాల్చిన గర్భంలో ఏవైనా సమస్యలు తలెత్తితే, వాటిని వ్యాక్సిన్‌తో ముడిపెట్టే అవకాశాలు ఉంటాయి. కాబట్టే వ్యాక్సిన్‌కూ కృత్రిమ గర్భధారణకూ మధ్య రెండు వారాల వ్యవధిని నిర్ణయించడం జరిగింది. అలాగే ఐవిఎఫ్ ద్వారా గర్భం దాల్చిన తర్వాత, సాధారణ గర్భిణుల మాదిరిగానే వీళ్లు కూడా వ్యాక్సిన్ వేయించుకోవచ్చు.

వెంటిలేటర్ మీదకు వెళ్లిన గర్భిణులు

వెంటిలేటర్ దశకు చేరుకున్న నిండు గర్భిణులది ఎంతో క్లిష్ట పరిస్థితి. అయినప్పటికీ నెల రోజుల పాటు వెంటిలేటర్ చికిత్స తీసుకుని, పూర్తిగా కోలుకుని బిడ్డతో పాటు ఇంటికి చేరుకున్న గర్భిణులు ఉన్నారు. వెంటిలేటర్ మీద ఉన్న తల్లి ఆరోగ్య పరిస్థితి, కడుపులో పెరుగుతున్న బిడ్డ వయసు ఆధారంగా వైద్యులు చికిత్సను నిర్ణయిస్తారు. కడుపులో పెరుగుతున్న బిడ్డ వయసు 26, 27 వారాలు దాటినప్పుడు ప్రసవం చేయవచ్చు. ఈమాత్రం గర్భస్థ వ్యవధితో ప్రసవం చేస్తే, బిడ్డ బ్రతికే అవకాశాలు ఎక్కువే!

కాబట్టి తల్లికి సోకిన కొవిడ్ ఇన్‌ఫెక్షన్ దశను బట్టి, ప్రసవం చేయడం వల్ల తల్లి ఆరోగ్య పరిస్థితి మెరుగయ్యే వీలు ఉన్నప్పుడు, గర్భం 28 వారాలు దాటితే సిజేరియన్ ద్వారా బిడ్డను బయటకు తీయవచ్చు. ప్రసవం చేయగలిగితే, తల్లికి మరిన్ని ఎక్కువ మందులు వాడుకోగలిగే వీలు దొరుకుతుంది. వెంటిలేటర్‌తో అందే ఫలితం కూడా ప్రసవం తర్వాత పెరుగుతుంది. నిండు గర్భంతో ఉన్నప్పుడు శ్వాసకోశ వ్యవస్థ పూర్తి స్థాయిలో పనిచేయలేదు. కాబట్టి ప్రసవం చేస్తే, వెంటిలేటర్ సహాయంతో శ్వాసకోశ వ్యవస్థ బలపడి, తల్లి కోలుకునే అవకాశాలు మెరుగవుతాయి. ఇలాంటి చికిత్సా విధానంతో వెంటిలేటర్ మీదకు వెళ్లిన గర్భిణులతో పాటు, బిడ్డనూ కాపాడుకోవచ్చు.

గర్భిణులు – వ్యాక్సిన్

గర్భిణులు కొవిడ్ వ్యాక్సిన్‌ను ఎప్పుడైనా వేయించుకోవచ్చు. అయితే యుకె, అమెరికా, భారత మార్గదర్శకాల ప్రకారం 12 వారాల స్కాన్ అయిపోయిన తర్వాత వ్యాక్సిన్ వేయించుకోవాలి. 12 వారాల గర్భంలో పిండం ఎదుగుదలలో లోపాలను గుర్తించే వీలుంది. కాబట్టి ఆ సమయంలో స్కాన్ ద్వారా ఎటువంటి లోపాలు లేవని నిర్ధారించుకోవడం అవసరం. అంతకంటే ముందే వ్యాక్సిన్ వేయించుకుని, ఆ తర్వాత స్కాన్‌లో లోపాలు కనిపిస్తే వ్యాక్సిన్ ప్రభావంగా అనుమానించే పరిస్థితి ఉంటుంది. కాబట్టి ఇలాంటి అనుమానాలకు తావు లేకుండా 12 వారాల స్కాన్ అయిపోయిన తర్వాతే వ్యాక్సిన్ వేయించుకోవాలనే మార్గదర్శకాలు ఉన్నాయి.

కోరింత దగ్గు, టెటనస్, డిఫ్తీరియా మొదలైన వ్యాక్సిన్లను గర్భిణులకు ఇవ్వడం జరుగుతోంది. వీటి వల్ల గర్భిణుల్లో ఆయా వ్యాధులతో పోరాడే యాంటీబాడీలు తయారై, కడుపులో పెరుగుతున్న బిడ్డకు కూడా అవి అందుతాయి. ఈ వి?ధానమే కొవిడ్ వ్యాక్సిన్‌కూ వర్తిస్తుంది. కొవిడ్‌తో పోరాడే యాంటీబాడీలు తల్లి నుంచి బిడ్డకూ కొంత మేరకు అందుతాయి. బిడ్డకు ప్రసరించిన యాంటీబాడీల మోతాదు మీదే బిడ్డకు అందే కొవిడ్ రక్షణ ఆధారపడి ఉంటుంది.

పాలిచ్చే తల్లులకు వ్యాక్సిన్

పాలిచ్చే తల్లులు ఎప్పుడైనా వ్యాక్సిన్ తీసుకోవచ్చు. వ్యాక్సిన్ తీసుకున్నంత మాత్రాన బిడ్డకు పాలివ్వడం మానవలసిన అవసరం లేదు. పాల ద్వారా తల్లి నుంచి ఆరోగ్య రక్షణ కల్పించే యాంటీబాడీలు బిడ్డకు సహజసిద్ధంగానే అందుతూ ఉంటాయి. అలాగే వాటితో పాటే కొవిడ్ యాంటీబాడీలు కూడా ఎంతో కొంత బిడ్డకు పాల ద్వారా అందుతాయి. కాబట్టి కొవిడ్ వ్యాక్సిన్ వేయించుకున్నా బిడ్డకు నిరభ్యంతరంగా పాలివ్వడం కొనసాగించవచ్చు.

# పిల్లల కోసం పరేషాన్..?

కొవిడ్ కాలంలో పిల్లల కోసం ప్రయత్నించవచ్చా? ఈ కోవకు చెందిన దంపతులు వ్యాక్సిన్ వేయించుకోవచ్చా... లేదా? ఐ.వి.ఎఫ్ లాంటి ఫెర్టిలిటీ చికిత్సలకు ఇది అనువైన సమయమేనా? పిల్లల కోసం ఆగే వీలు లేని వాళ్లకు ప్రత్యామ్నాయం ఏంటి? తల్లితండ్రులు కావాలనుకునే దంపతులను వేధిస్తున్న ప్రశ్నలివి!

కొవిడ్ సెకండ్ వేవ్ ఉధృతంగా ఉన్న ప్రస్తుత సమయం పిల్లల కోసం ప్రయత్నాలకు అనువైనదేనా? ఓ పక్క వ్యాక్సిన్ వేయించుకోకపోతే కొవిడ్ సోకుతుందనే భయం, వేయించుకుంటే వ్యాక్సిన్ ప్రభావం కడుపులో పెరిగే బిడ్డ మీద పడుతుందేమోననే ఆందోళనలు కూడా దంపతులను అయోమయానికి గురి చేస్తున్నాయి. అన్ని జాగ్రత్తలూ పాటించి గర్భం దాల్చినా, కొవిడ్ కాలంలో బిడ్డను కనడం ఎంతవరకూ క్షేమం? అనే సమాధానం దొరకని చిక్కు ప్రశ్నలు సైతం దంపతులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. మరి కొవిడ్ కాలం పిల్లలను కనాలనుకునే దంపతులకు ఎంత మేరకు సురక్షితం?

వాయిదా వేయగలిగితే...

మహిళల్లో గర్భం దాల్చే అవకాశాలు పెరిగే వయసుతో పాటు తరిగిపోతూ ఉంటాయి. కాబట్టి 30 ఏళ్లకు చేరుకున్న మహిళలు పిల్లల ప్రయత్నాలను వాయిదా వేయడం సరి కాదు. అయితే అంతకంటే తక్కువ వయస్కులు ఈ ఏడాది పిల్లల ప్రయత్నాలు మానుకోవడమే శ్రేయస్కరం. గర్భిణులకు కొవిడ్ సోకితే, భవిష్యత్తులో ఆ బిడ్డ ఎదుగుదల మీద పడే ప్రభావం గురించిన అధ్యయనాలు విస్తృతంగా జరగలేదు. పైగా ప్రసవ సమయానికి కొవిడ్ పరిస్థితులు, పరిణామాలు ఎలా ఉంటాయో ఇప్పుడే ఊహించడం కష్టం. పైగా ఇప్పుడు విస్తరించి ఉన్న కొత్త కొవిడ్ వేరియెంట్ల ప్రభావం దంపతుల ఫెర్టిలిటీ మీద ఏ మేరకు ఉంటుందనే అంశం మీద కూడా స్పష్టత లేదు. కాబట్టి 30 ఏళ్ల కంటే తక్కువ వయసున్న మహిళలు గర్భధారణను వాయిదా వేసుకోవడమే మేలు. అయితే ఆరోగ్యపరంగా, వయసు రీత్యా గర్భధారణను వేసుకోలేని దంపతులు వైద్యుల పర్యవేక్షణలో మెలుగుతూ, అన్ని జాగ్రత్తలు పాటిస్తూ గర్భం దాల్చవచ్చు. గర్భధారణకు సంబంధించినంతవరకూ దంపతులు ఇద్దరూ స్పష్టతతో, కొవిడ్ పట్ల పూర్తి అవగాహనతో వైద్యుల సూచనలను కచ్చితంగా పాటించాలి.

ఫెర్టిలిటీ చికిత్సలు!

ఐ.యు.ఐ, ఐ.వి.ఎఫ్ మొదలైన ఫెర్టిలిటీ చికిత్సలు ఖర్చుతో, శ్రమతో కూడుకున్నవి. ఈ చికిత్సలతో గర్భం దాల్చిన తర్వాత గర్భిణికి కొవిడ్ సోకే వీలు లేకపోలేదు. అలాగే ప్రసవ సమయానికి కొవిడ్ పరిణామాలు ఎలా ఉంటాయో ఇప్పుడే అంచనా వేయలేం! ఆ సమయానికి ఆస్పత్రులకు వెళ్లలేని పరిస్థితి చోటుచేసుకుంటే, ప్రసవం క్లిష్టంగా పరిణమించే వీలుంది. కాబట్టి ఈ అంశాలన్నిటినీ దృష్టిలో పెట్టుకుని ఫెర్టిలిటీ చికిత్సలను ఆశ్రయించాలి. లేదంటే కొవిడ్ సోకకుండా దంపతులిద్దరూ వ్యాక్సిన్ వేయించుకుని, ఆ తర్వాతే ఈ చికిత్సలు ప్రయత్నించవచ్చు. అయితే వ్యాక్సిన్ రెండు డోసులు వేయించుకున్న రెండు నెలల తర్వాతే ఫెర్టిలిటీ చికిత్సలు మొదలుపెట్టుకోవాలి.

వ్యాక్సిన్ ప్రభావం ఏ మేరకు?

వ్యాక్సిన్ ప్రభావం కడుపులో పెరిగే బిడ్డ మీద ఉంటుంది. కాబట్టే గర్భిణులు వ్యాక్సిన్‌కు అనర్హులు. వ్యాక్సిన్ ప్రభావం పురుషుల వీర్యకణాల మీద ఏ మేరకు ఉంటుందనే అంశం గురించి పూర్తి స్థాయిలో అధ్యయనాలు జరగలేదు. అయితే వైరల్ ఇన్‌ఫెక్షన్లు సోకినా, వ్యాక్సిన్ తీసుకున్నా... ఆ ప్రభావాలు పురుషుల వీర్యాన్ని కచ్చితంగా ప్రభావం చేస్తాయి. వీర్యకణాల డి.ఎన్.ఎలో లోపాలు తలెత్తుతాయి. అలాంటి వీర్యకణాలతో గర్భం దాల్చడం వల్ల, ఆ ప్రభావం పుట్టబోయే పిల్లల మీద పడుతుంది. పిల్లలు జన్యులోపాలతో పుట్టవచ్చు. పిల్లల్లో ఎదుగుదల లోపాలు కూడా తలెత్తవచ్చు. అలాగే కరోనా వైరస్ ప్రభావం కూడా వీర్యాన్ని కొంతమేరకు దెబ్బతీస్తుంది. గత ఏడాది కొవిడ్ సోకి, లక్షణాలు కనిపించని కొందరు పురుషుల్లో వీర్యకణాల ఉత్పత్తి తగ్గుదల కనిపించింది. కాబట్టి పిల్లల కావాలనుకునే పురుషులు వ్యాక్సిన్ వేయించుకోవడం అత్యవసరం. అయితే వ్యాక్సిన్ విషయంలో కొన్ని నియమాలు పాటించాలి.

రెండు నెలల తర్వాతే...

వ్యాక్సిన్ తీసుకున్నప్పుడు ఆ సమయంలో తయారయ్యే వీర్యం మీద పరిమిత కాలం పాటు మాత్రమే వ్యాక్సిన్ ప్రభావం ఉంటుంది. కాబట్టి వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకున్న తర్వాత, రెండు నుంచి మూడు నెలల పాటు పిల్లల ప్రయత్నాలు మానుకోవాలి. ఆ సమయంలోగా వీర్యం మీద వ్యాక్సిన్ ప్రభావం తగ్గి, ఆరోగ్యవంతమైన వీర్యం తయారవుతుంది. ఈ నియమం సహజసిద్ధ గర్భధారణ, ఐ.వి.ఎఫ్ మొదలైన ఫెర్టిలిటీ చికిత్సలు రెండింటికీ వర్తిస్తుంది.

బ్యాంకులో దాచుకోవచ్చు!

పిల్లల కోసం ప్రయత్నించాలనుకునే దంపతులకు వ్యాక్సిన్ ప్రభావం గురించిన భయాలు ఉండడం సహజం. ఇలాంటివాళు



భవిష్యత్తు అవసరాల కోసం అండాలు, స్పెర్మ్‌ను బ్యాంకులో నిల్వ చేసుకోవచ్చు. వ్యాక్సిన్‌కు ముందు మహిళలు తమ అండాలను, పురుషులు స్పెర్మ్‌ను ఫెర్టిలిటీ క్లినిక్స్‌లోని బ్యాంకుల్లో ఫ్రీజ్ చేయించుకుని, పరిస్థితులు అనుకూలించిన తర్వాత పిల్లల ప్రయత్నాలు కొనసాగించవచ్చు. వ్యాక్సిన్ వేయించుకున్న తర్వాత ఫెర్టిలిటీ సమస్యలు ఎదురైనా, లేదా కొత్త వేరియెంట్ విజృంభించి గర్భధారణను మళ్లీ వాయిదా వేసుకునే పరిస్థితి తలెత్తినా ఇలా దాచుకున్న అండాలు, వీర్యకణాలు అక్కరకొస్తాయి. పైగా స్పెర్మ్ ఫ్రీజింగ్‌కు అయ్యే ఖర్చు కూడా తక్కువే! ఆరు నెలల స్పెర్మ్ ఫ్రీజింగ్‌కు అయ్యే ఖర్చు మూడు నుంచి ఐదు వేల లోపే ఉంటుంది. కాబట్టి ఈ వెసులుబాటును ఉపయోగించుకోవచ్చు.

మహిళలు – కొవిడ్ వ్యాక్సిన్!

18 ఏళ్లు పైబడిన పెళ్లి కాని అమ్మాయిలు నిరభ్యంతరంగా వ్యాక్సిన్ వేయించుకోవచ్చు.

తల్లి పాల మీద వ్యాక్సిన్ ప్రభావం ఉంటుంది. కాబట్టి పిల్లలకు పాలిచ్చినంత కాలం తల్లులు వ్యాక్సిన్ వేయించుకోకూడదు.

పెద్ద పిల్లలున్న తల్లులు వ్యాక్సిన్ వేసుకోవచ్చు.

ఐ.వి.ఎఫ్, ఐ.యు.ఐ మొదలైన ఫెర్టిలిటీ చికిత్సలు తీసుకుంటున్న మహిళలు వ్యాక్సిన్ వేయించుకోకూడదు.

సహజసిద్ధంగా గర్భం దాల్చాలనుకునే మహిళలు, వ్యాక్సిన్ రెండు డోసులు వేసుకున్న రెండు నుంచి మూడు నెలల తర్వాతే ఆ ప్రయత్నాలు మొదలుపెట్టాలి.

## ఈ లక్షణాలు గమనించారా?

ఇంటి పనుల్లో తలమునకలై ఉండే మహిళలు కాస్త నలతగా ఉన్నా పెద్దగా పట్టించుకోరు. ఉద్యోగినులైతే ఇంటి పనీ, ఆఫీసు పనీ చక్కబెట్టుకోవడంలో తీరికలేకుండా ఉంటారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తినా... అదే తగ్గిపోతుందనో, ఏమీ కాదనో నిర్లక్ష్యం చేస్తారు. ఈ ధోరణే చివరకు తీవ్రమైన అనారోగ్యాలకు దారి తీస్తుంది. నిజానికి, భవిష్యత్తులో తలెత్తే అవకాశం ఉన్న సమస్యలకు హెచ్చరికల్లా... శరీరంలో ముందు నుంచే కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి. వాటిని గమనించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే రాబోయే ముప్పును నివారించుకోవచ్చు.

బరువులో మార్పు వస్తోందా?: హఠాత్తుగా బరువు తగ్గిపోతుంటే దాని వెనుక ఆందోళన చెందాల్సిన కారణం ఏదో ఉంటుంది. అలాగే, బరువు ఎక్కువగా పెరిగిపోతూ ఉంటే... అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో అసాధారణమైన మార్పులు కారణం కావచ్చు. బరువులో ఇలాంటి మార్పులు హైపర్ థైరాయిడిజం, హైపోథైరాయిడిజం, హార్మోన్లలో సమతుల్యత దెబ్బతినడం లాంటివాటికి దారి తీయవచ్చు.

జుట్టు విపరీతంగా రాలుతోందా?: రోజుకు యాభై నుంచి వంద కేశాలు రాలిపోవడం సాధారణం. కానీ చాలా ఎక్కువగా జుట్టు రాలిపోతూ ఉంటే అశ్రద్ధ చెయ్యకండి. ఆటోఇమ్యూన్ డిజార్డర్లు, థైరాయిడ్ సమస్యలు, కీలకమైన విటమిన్ లోపాలకు ఇది సంకేతం కావచ్చు.

అలసటగా, నీరసంగా అనిపిస్తోందా?: రోజంతా తీరికలేకుండా పని చేసినప్పుడు అలసటగా, నీరసంగా అనిపించడం సహజం. ప్రధానంగా మహిళలు ఎక్కువగా నిర్లక్ష్యం చేసే విషయం కూడా ఇదే. కాస్త విశ్రాంతి తీసుకుంటే సర్దుకుంటుందని అనుకుంటారు. కానీ, తగినంత సేపు నిద్రపోయినా... అలసటగా అనిపిస్తే సందేహించాల్సిందే. రక్తహీనత, గుండె, కాలేయం, మూత్రపిండాల సమస్యలు... ఇలా ఎన్నో అనారోగ్యాలకు ఇది సూచన కావచ్చు. వెంటనే వైద్యుల్ని సంప్రతించండి.

పాలిండ్లలో మార్పులు: పాలిండ్ల వాపు, గడ్డలు, దురద, ఎర్రబారడం లాంటి లక్షణాలు కనిపిస్తే అప్రమత్తం కావాలి. ఇవి బ్రెస్ట్ కేన్సర్ లక్షణాలు కావచ్చు. వెంటనే స్క్రీనింగ్ చేయించుకొని, అనుమానాన్ని నివృత్తి చేసుకోండి. మొదట్లోనే గుర్తించడం వల్ల బ్రెస్ట్ కేన్సర్ నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువ. ఒకవేళ అది కేన్సర్ కాకపోయినా, సమస్యేమిటనేది వైద్యులు గుర్తించి, చికిత్స చెయ్యడానికి వీలుంటుంది.

ఋతుక్రమం సక్రమంగా లేదా?: మహిళలు ఎక్కువగా నిర్లక్ష్యం చేసే విషయాల్లో ఇదొకటి. థైరాయిడ్ డిజార్డర్స్, గర్భకోశ సమస్యలకు ఇది సంకేతం కావచ్చు. కాబట్టి ఋతుక్రమంలో తేడాలు చోటు చేసుకుంటే వెంటనే వైద్యుల్ని కలవండి.

ఇవి కూడా గమనించండి: మూత్రం రంగు మారడం, దుర్వాసన, పొట్ట నొప్పి, పీకుతున్నట్టు ఉండడం, ఊపిరి సరిగ్గా అందకపోవడం, మగత, తరచూ తలనొప్పి... ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వైద్య సలహా తీసుకోవడంలో ఏమాత్రం అశ్రద్ధ చెయ్యకండి.

## మెగా మేనల్లుడికి నాగ్ అన్ని కోట్లు ఇస్తున్నాడా..?



మెగా మేనల్లుడు సాయి తేజ్ సోదరుడు పంజా వైష్ణవ్ తేజ్ 'ఉప్పెన' సినిమాలతో హీరోగా గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు. డెబ్యూ హీరోగా ఎన్నో సరికొత్త రికార్డులు నమోదు చేశాడు. దాదాపు రూ.35 కోట్ల బడ్జెట్ తో రూపొందిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్ల వరకు గ్రాస్ రాబట్టింది. ఫస్ట్ సినిమాతోనే క్రేజీ హీరోగా మారిపోయిన వైష్ణవ్ తో సినిమాలు చేయడానికి పెద్ద నిర్మాణ సంస్థలు ఉత్సాహం చూపిస్తున్నాయి. ఇప్పటికే కొన్ని ప్రాజెక్ట్స్ కు సైన్ చేసిన వైష్ణవ్.. 'కింగ్' అక్కినేని నాగార్జున నిర్మాణంలో ఓ మూవీ చేయనున్నాడు. న్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో వైష్ణవ్ తేజ్ హీరోగా ఓ సినిమా నిర్మించనున్నట్లు నాగార్జున ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. అయితే దీని కోసం మెగా మేనల్లుడికి మంచి రెమ్యూనరేషన్ ఇస్తున్నారని.. అది రూ.4 - రూ.4.5 కోట్ల మధ్య ఉంటుందని ప్రచారం జరుగుతోంది. ఇతర హీరోలతో చిన్న మీడియం బడ్జెట్ సినిమాలు చేసే నాగ్.. అంత పారితోషికం ఇస్తున్నారనే దాంట్లో నిజమెంతో చూడాలి. ఇకపోతే డెబ్యూ డైరెక్టర్ పృథ్వీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తారని సమాచారం. ఇదొక హాకీ బ్యాక్ డ్రాప్ లో రూపొందే స్పోర్ట్స్ డ్రామా అని.. వైష్ణవ్ హాకీ ప్లేయర్ గా కనిపిస్తారని టాక్. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రాన్ని త్వరలోనే ప్రారంభించే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా వైష్ణవ్ తేజ్ రెండో చిత్రాన్ని క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో పూర్తి చేశాడు. ఇందులో రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇంకా టైటిల్ ప్రకటించని ఈ చిత్రాన్ని విడుదలకు సిద్ధం చేస్తున్నారు. అలానే గిరీశయ్య దర్శకత్వంలో మెగా హీరో ఓ చిత్రాన్ని ప్రారంభించారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ పై బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. కేతిక శర్మ ఇందులో వైష్ణవ్ కి జోడీగా నటిస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

## అల అమెరికాపురములో.. థమన్ వ్వాటే ప్లాన్?

విదేశాల్లో సంగీత కచేరీలకు ఎలాంటి గిరాకీ ఉంటుందో తెలిసిందే. అమెరికా లాంటి చోట్ల మన సంగీతదర్శకులు సీనియర్ గాయకులు ఇప్పటికే ఎన్నో కచేరీలు (లైవ్ కాన్సెర్టులు) నిర్వహించి గొప్ప ఆర్జకులుగా ఉన్నారు. ఈ కచేరీలతో సంగీత దర్శకుడు.. గాయనీగాయకుల ఆదాయం చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఉంటుంది. పైగా విదేశీ విహారాలు సహా ఎన్నారైల్లో గొప్ప పేరు గుర్తింపు దక్కుతుంది. అయితే కరోనా వల్ల ఇలాంటి పర్యటనలకు పెద్ద పంచ్ పడిపోయింది. ఆదాయం కూడా జీరో అయిపోయింది. అమెరికా లాంటి చోట్ల కరోనా విలయ తాండవం ఆడడంతో అన్ని కచేరీలకు బ్రేక్ పడిపోయింది. కానీ ఆరంభం మహమ్మారీ విషయంలో తడబడిన అమెరికా తమ దేశంలో ఉన్న 20కోట్ల మందికి శరవేగంగా వ్యాక్సినేషన్ చేయించి



ఇప్పుడు ధీమాగా ఉంది. అందుకే భారతదేశంలో లేని అవకాశం అమెరికాలో కలుగుతోంది. సరిగ్గా ఇలాంటి సమయంలో సంగీత దర్శకుడు ఎస్.ఎస్.థమన్ తో కలిసి హంసిని ఎంటర్ టైన్ మెంట్స్- ఆహా-వీడియో బృందాలు సరైన ప్లాన్ తో ముందుకొచ్చాయి. అల మ్యూజిక్ ఆల్బమ్ ని చార్ట్ బస్టర్ గా నిలిపిన థమన్ నేతృత్వంలో అమెరికాలో భారీ లైవ్ కాన్సెర్ట్ కి ప్లాన్ చేయడం ఆసక్తిని కలిగిస్తోంది. కరోనా విలయం తర్వాత అమెరికాలోని భారతీయ ఎన్నారైలకు ఇది అతి పెద్ద వినోద కార్యక్రమం కానుంది. దీనికి స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ ప్రచారకర్తగా ఉన్నారు. తాజాగా తన అలా వైకుంఠపురములో స్వరకర్త తమన్ తదుపరి సంగీత కచేరీ ల అమెరికాపురములో%--% ప్రత్యేక వీడియో ప్రోమోను ఆయన ఆవిష్కరించారు. ఎస్.ఎస్. థమన్ షోమ్యాన్ లా ఈ వీడియోలో ఎంట్రీ ఇవ్వగా.. లెజండరీ డ్రమ్మర్ శివమణి ప్రశంసలు పొందిన ఫ్లూటిస్ట్ నవీన్ తో పాటు వీడియోలో తమ ప్రదర్శనతో కనిపించారు. తమన్ ఎంతో స్టైలిష్ గా కనిపిస్తూ వీడియోలో ఆశ్చర్యపరిచారు. ప్రజలు తమన్ మాయాజాలం విన్నారు.. %వావా% సంగీతం రూపంలో.. చఅల అమెరికాపురములో ప్రత్యక్షంగా మ్యాజిక్ ఎక్స్ పీరియెన్స్ చేయడానికి సిద్ధంగా ఉండండి. నేను అతని సంగీతాన్ని ఆస్వాధించినట్టే.. అమెరికాలోని ప్రజలు దీన్ని ఇష్టపడతారని నేను అనుకుంటున్నాను. నా సోదరుడికి శుభాకాంక్షలు అని అల్లు అర్జున్ ట్వీట్ చేశారు. అల అమెరికాపురములో టూర్ అమెరికాలోని పలు నగరాల్లో జరుగుతుంది. హంసిని ఎంటర్ టైన్ మెంట్స్ సంగీత ప్రదర్శనను నిర్వహిస్తోంది. కచేరీ గురించి మరిన్ని వివరాలు వీడియోలో అందుబాటులో ఉన్నాయి.



# ప్రకాశ్ రాజ్ టీం నుంచి ముగ్గురు ఔట్? మొదట్లోనే షాక్?



టాలీవుడ్ లో కాక రేపటమే కాదు.. రెండు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారాయి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ 'మా' కార్యవర్గ ఎన్నికలు. షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది మొదట్లో జరగాల్సిన ఈ ఎన్నికల్ని కరోనా కారణంగా వాయిదా వేశారు. ఈ ఎన్నికల్లో తాను అధ్యక్ష స్థానం నుంచి పోటీ చేయనున్నట్లుగా ప్రకటించి సంచలనంగా మారటమే కాదు.. వేగంగా పరిణామాలు మారేందుకు కారణమయ్యారు విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్. స్వతహాగా కన్నడిగుడైన ఆయన 'మా' లో ఎలా పోటీ చేస్తారంటూ చిత్రమైన వాదనను తీసుకొచ్చారు. లోకల్.. నాన్ లోకల్ అంటూ కొత్త మాటలు తెర మీదకు వచ్చాయి. ఓపక్క ఇలాంటి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారగా.. మరోవైపు ప్రకాశ్ రాజ్ బలం తక్కువేం కాదు సుమా అంటూ.. ఆయన తన ప్యానల్ సభ్యుల వివరాల్ని మీడియాకు విడుదల చేయటం.. ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చేయటంతో.. టాలీవుడ్ కు చెందిన పలువురు ఒక్కసారిగా అలెర్టు అయ్యారు. ఒకరు తర్వాత ఒకరు అన్నట్లుగా 'మా' ఎన్నికల్లో పోటీ చేస్తామంటూ తెర మీదకు వచ్చారు. ఇలా ఏకంగా నలుగురు ప్రముఖులు.. తాము 'మా' అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేది ఖాయమని తేల్చి చెప్పారు. ఇదే సమయంలో ప్రకాశ్ రాజ్ తన టీంతో కలిసి ప్రెస్ మీట్ పెట్టి మరింత దూకుడు ప్రదర్శించారు. తన ప్యానల్ కు చెందిన కొందరు వేర్వేరుప్రాంతాల్లో ఉన్న నేపథ్యంలో.. వారు మీడియా మీట్ కు రాలేదని చెప్పటమే కాదు.. ఫోన్లో వీడియో ద్వారా.. వారి సందేశాన్ని చూపించారు. ఇదిలా ఉంటే.. సదరు ప్రెస్ మీట్ లో మెగా సోదరుడు నాగబాబు చేసిన వ్యాఖ్యలు కలకలాన్ని రేపాయి. కొద్దికాలంగా 'మా' మసకబారిందన్న ఆయన వ్యాఖ్యపై పలువురు ఫీల్ అయ్యారు. ఆయనకు ముందు మాట్లాడిన బండ్ల గణేశ్ ఆచితూచి మాట్లాడి.. అందరిని కలుపుకు పోయేలా మాట్లాడితే.. నాగబాబు మాత్రం కాస్తంత దూకుడును ప్రదర్శించారు. నాగబాబువ్యాఖ్యల అనంతరం చాలానే పరిణామాలు చోటు చేసుకున్నాయి. అన్నింటికి మించి.. నాగబాబు'మా' అధ్యక్షుడిగా వ్యవహరించిన సమయంలో 'మా' ఆఫీస్ కోసం సింగిల్ బెడ్రూం ప్లాట్ ను కొనుగోలు చేయటం.. దానికి భారీగా ఖర్చు చేసిన వైనం బయటకు వచ్చింది. ఇంతా చేస్తే.. దాన్ని ఆయన తర్వాత అధ్యక్షుడైన శివాజీరాజా కారుచౌకగా అమ్మేశారన్న ఆరోపణలతో కథనాలు వచ్చి సంచలనంగా మారాయి. అంతేకాదు.. 'మా' అసోసియేషన్ కు సంబంధించిన మరికొన్ని అంశాలు మీడియాలో వార్తలుగా వచ్చాయి. 900 మందికి పైగా సభ్యులున్న ఈ అసోసియేషన్ బైలా కేవలం మూడు పేజీలే అన్న మాటతో పాటు.. ఇందులో ఉన్న లోపాలపై కథనాలు రావటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. దీంతో.. ఇప్పటివరకు అధ్యక్ష స్థానం బరిలో ఉంటానని.. తాను విజయం సాధిస్తే.. 'మా' రూపురేఖలు మారుస్తానని చెప్పటమేకాదు.. తన ప్యానెల్ లో అందరూ ప్రశ్నించేవారేనని ప్రకాశ్ రాజ్ పేర్కొన్నారు. అలాంటి స్వంతంత్ర భావాలున్న ముగ్గురు.. తాము ప్రకాశ్ రాజ్ కు మద్దతు ఇవ్వలేమని తాజాగా తేల్చి చెప్పినట్లుగా తెలుస్తోంది. ఈ పరిణామం ప్రకాశ్ రాజ్ టీంలో కొత్త కలకలంగా మారిందని చెబుతున్నారు. 'మా' ఎన్నికల్లో పోటీ చేసి ఏదో మంచి చేయాలనే అనుకున్నాం కానీ.. లోతుల్లోకి వెళుతుంటే తమకు తెలియని ఎన్నో విషయాలు ఉన్నట్లుగా అర్థమవుతుందని.. అందుకే తాము మిడిల్ డ్రాప్ కావాలని డిసైడ్ అయినట్లుగా చెప్పటమే కాదు...అందుకు తగ్గ ప్రకటనలు చేస్తామని చెబుతున్నట్లు సమాచారం. అదే జరిగితే.. తమ ప్యానల్ కు తీవ్ర నష్టం వాటిల్లుతుందని.. తొందరపడొద్దని సదరు ముగ్గురిని కోరుతున్నట్లు చెబుతున్నారు. మరీ వ్యవహారం ఏ మలుపు తిరుగుతుందో చూడాలి.

## రాజమౌళి ట్వీట్ కు దిల్లీ విమానాశ్రయం ఆన్సర్



దిల్లీ

విమానాశ్రయంలో కనీస సౌకర్యాలు కూడా ఇవ్వకపోవడంపై ప్రయాణీకులు అసహనానికి గురవుతున్నట్లు ప్రముఖ దర్శకుడు రాజమౌళి ట్వీట్ చేసిన సంగతి తెలిసినదే. దిల్లీ విమానాశ్రయ సిబ్బంది జక్కన్న ట్వీట్ కు రిప్లయ్ ఇచ్చింది. ప్రియమైన రాజమౌళి గారు.. సూచనలు ఇచ్చినందుకు ధన్యవాదాలు. విహారయాత్రకు సరైన సౌకర్యాలను అందిస్తాం. ఆర్టీపీసీఆర్ వివరాల కోసం డెస్క్ లు ఉన్నాయి. మేము అదనపు డెస్కుల్ని ఏర్పాటు చేస్తాము. ప్రయాణీకులకు కనిపించే విధంగా బోర్డులను అమర్చుతున్నాం అని సిబ్బంది నుంచి సమాధానం ఇచ్చింది. రాజమౌళి శుక్రవారం ఉదయం దిల్లీ విమానాశ్రయానికి వచ్చినప్పుడు అక్కడ అసౌకర్యంపై కాస్త అసహనం కనబరిచారు. కరోనా మార్గదర్శకాల ప్రకారం ఆర్టీపీసీఆర్ పరీక్షలను చేయించుకోవాలి. ఆర్టీపీసీఆర్ కోసం విమానాశ్రయంలో దరఖాస్తును నింపాల్సిన చోట సరైన సౌకర్యాలు లేవని జక్కన్న ట్వీట్ చేశారు. అలాగే విమానాశ్రయం నుంచి బయటకు వచ్చే చోట వీధి కుక్కల సమూహంతో ఇబ్బంది ఉందని కూడా రాజమౌళి తన ట్వీట్ లో తెలియజేశారు. విదేశీయుల్లో ఇలాంటివి అగౌరవం పెంచుతాయని అభిప్రాయపడ్డారు. అయితే ఈ సూచనకు విమానాశ్రయ సిబ్బంధి నుంచి ఆన్సర్ లేదు. ప్రస్తుతం రాజమౌళి ఆర్.ఆర్.ఆర్ లాంటి భారీ పాన్ ఇండియా చిత్రంతో బిజీగా ఉన్నారు. రామ్ చరణ్ - ఎన్టీఆర్ కథానాయకులుగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం పెండింగ్ చిత్రీకరణను పూర్తి చేస్తున్నారు. అక్టోబర్ లో ఈ మూవీ ప్రకటించిన తేదీకే రిలీజ్ కానుంది. అక్టోబర్ 13 రిలీజ్ తేదీని మరోసారి చిత్రబృందం కన్ఫామ్ చేసింది. సెకండ్ వేవ్ ప్రభావం ప్రస్తుతం క్షీణిస్తున్న నేపథ్యంలో జక్కన్న టీమ్ కాన్ఫిడెంట్ గా ఉందని అర్థమవుతోంది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com